పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 12 సంచిక : 267 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు (ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 6 జూన్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :267 PAGES :8 EDITOR : G. A. RAO (ANAND GANTYADA) PUBLISHED : VISAKHAPATNAM SAT 6 JUNE 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

ఎండను లెక్కచేయకుండా..

విశాఖ రోడ్లపై సీఎం చంద్రబాబు సైకిల్ సవారీ

- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సైకిల్ తొక్కిన సీఎం చంద్రబాబు
- విశాఖ ఏయూ గ్రౌండ్స్ నుంచి నోవాటెల్ వరకు సాగిన ర్యాలీ
- 5.5 కిలోమీటర్ల దూరాన్ని 21 నిమిషాల్లో పూర్తి చేసిన ముఖ్యమంత్రి
- సీఎంతో పాటు పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు

పెన్ పవర్ డెస్క్:ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నంలో సైకిల్ సవారీ చేశారు. నగరంలోని ఆంధ్ర యూనివర్సిటీ (ఏయూ) గ్రౌండ్స్ నుంచి నోవాటెల్ హోటల్ వరకు జరిగిన ఈ ర్యాలీలో ఆయన ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం 5.5 కిలోమీటర్ల దూరాన్ని 21 నిమిషాల 18 సెకండ్లలో పూర్తి చేశారు.ఈ సైకిల్ యాత్ర ఏయూ గ్రౌండ్స్‌లో ప్రారంభమై త్రీ టౌన్ పోలీస్ స్టేషన్, పోలమాంబ గుడి, వాల్తేరు, బీచ్ రోడ్ మీదుగా నోవాటెల్ హోటల్ వద్ద ముగిసింది. ర్యాలీ సమయంలో ఎండ తీవ్రంగా ఉన్నప్పటికీ, చంద్రబాబు ఏమాత్రం అలసట లేకుండా సైకిల్ తొక్కుతూ ముందుకు సాగారు. దారిపొడవునా ప్రజలకు అభివాదం చేస్తూ ఆయన తన ప్రయాణాన్ని కొనసాగించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వెంట జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని సైకిల్ తొక్కారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీని నిర్వహించారు.

ఏపీలో చిన్న న్యూక్లియర్ రియాక్టర్లు...

రష్యా దిగ్గజం రోసాటమ్‌కు లోకేష్ ప్రతిపాదన

- రష్యా పర్యటనలో ఏపీకి పెట్టుబడులే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ చర్చలు
- అణు విద్యుత్, డీశాలినేషన్ ప్లాంట్ల ఏర్పాటుకు రోసాటమ్‌కు ప్రతిపాదనలు
- అల్యూమినియం ప్లాంట్లు, రిఫైనరీల ఏర్పాటుకు రుసాల్ సంస్థకు ఆహ్వానం
- ఆర్కిటిక్ సముద్ర మార్గం ద్వారా ఏపీకి వాణిజ్య అవకాశాలపై సదస్సులో ప్రసంగం
- లోకేష్ ప్రతిపాదనలను పరిశీలిస్తామని హామీ ఇచ్చిన రష్యా కంపెనీలు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా, వాణిజ్యపరంగా మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ రష్యా పర్యటనలో కీలక అడుగులు వేస్తున్నారు. తన పర్యటనలో నాలుగో రోజు, ఆయన సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో ప్రపంచ ప్రఖ్యాత అణుశక్తి దిగ్గజం రోసాటమ్ , అల్యూమినియం

- మిగతా 2లో

ఆంధ్రా రొయ్య.. ప్రపంచస్థాయికి వెళ్లాలి: విశాఖ ఆక్వా సదస్సులో చంద్రబాబు



- బ్లూ ఎకానమీకి ఆంధ్రప్రదేశ్‌ను కేంద్ర బిందువుగా తీర్చిదిద్దుతామని సీఎం చంద్రబాబు వెల్లడి
- అమరావతి నుంచి నెల్లూరు వరకు ఆక్వా కారిడార్ అభివృద్ధికి ప్రణాళిక
- భారత సముద్ర ఆహార ఎగుమతుల్లో ఏపీ వాటా 38 శాతం అని వెల్లడి
- ఆక్వా రంగ అభివృద్ధికి కేంద్రానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ
- 'ఆంధ్రా ష్రింప్.. ఇండియా సీ-ఫుడ్' అనే బ్రాండ్ స్థాపించాలని పిలుపు

- మిగతా 2లో

పెన్ పవర్ డెస్క్:భవిష్యత్ అంతా బ్లూ ఎకానమీదేనని, భారతదేశ బ్లూ ఎకానమీకి ఆంధ్రప్రదేశ్‌ను కేంద్ర బిందువుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోవడంలో ఆక్వా రంగం అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. విశాఖపట్నంలో జరిగిన సీ-ఫుడ్ ఎగుమతుల జాతీయ వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆక్వా రంగ అభివృద్ధికి తన

డీఎస్సీపై ప్రభుత్వం ఫుల్ క్లారిటీ..

హారిజాంటల్ రిజర్వేషన్‌పై సుదీర్ఘ వివరణ

- డీఎస్సీ నియామకాల్లో హారిజాంటల్ రిజర్వేషన్ పై ప్రభుత్వ సమగ్ర వివరణ
- జీవో 77 ప్రకారమే పోస్టుల భర్తీ, సుప్రీంకోర్టు ఆదేశాల అమలు అని వెల్లడి
- వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్ల మధ్య తేడాను ఉదాహరణలతో స్పష్టం చేసిన అధికారులు
- స్పోర్ట్స్ కోటా, దివ్యాంగుల కోటా ఎంపికలు నిబంధనల ప్రకారమే జరిగాయని వెల్లడి

2లో

- కాల్ లెటర్ వస్తే ఉద్యోగం వచ్చినట్లు కాదు, అది కేవలం సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసమేనని స్పష్టీకరణ

జనసేన పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా లింగమనేని రమేష్...

- జనసేన రాజ్యసభ అభ్యర్థిగా లింగమనేని రమేష్
- అధికారికంగా ఖరారు చేసిన పవన్ కల్యాణ్
- శనివారం మధ్యాహ్నం నామినేషన్ దాఖలు చేయనున్న రమేష్
- కష్టకాలంలో నిలిచినందుకే పదవి అన్న జనసేన
- 2015 నుంచి పవన్ వెన్నంటి ఉన్న లింగమనేని రమేష్

- మిగతా 2లో

కేరళను ముంచెత్తుతున్న భారీ వర్షాలు..

ఐఎండీ హెచ్చరిక

- కేరళలో తీవ్రరూపం దాల్చిన నైరుతి రుతుపవనాలు
- ఐదు ఉత్తర జిల్లాలకు ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ
- శనివారం అతి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిక
- పలుచోట్ల ఈదురు గాలులకు నేలకూలిన చెట్లు
- కొండ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

- మిగతా 2లో

భారత్‌తో కలిసి ఎస్‌యూ-57 ఫైటర్ జెట్ రూపొందించడానికి సిద్ధం

- ఎస్‌యూ-57 యుద్ధ విమానాలను సంయుక్తంగా అభివృద్ధి చేద్దామన్న పుతిన్
- టెక్నాలజీ బదిలీపై ఎలాంటి ఆంక్షలు ఉండవని స్పష్టం
- స్వదేశీ AMCA ప్రాజెక్టు ఆలస్యం నేపథ్యంలో రష్యా ప్రతిపాదన
- గతంలో అధిక వ్యయంతో నిలిచిపోయిన ఫైటర్ జెట్ ఒప్పందానికి మళ్లీ తెర
- ప్రస్తుతానికి ఇదే అత్యుత్తమ యుద్ధ విమానమని పుతిన్ వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:భారత్‌తో రక్షణ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కీలక ప్రతిపాదన చేశారు. ఐదో తరం స్టెల్త్ ఫైటర్ జెట్ అయిన 'సుఖోయ్-57'ను భారత్‌తో కలిసి ఉమ్మడిగా అభివృద్ధి చేసేందుకు, ఉత్పత్తి చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఈ యుద్ధ విమానానికి

- మిగతా 2లో

మంత్రులకు శాఖల కేటాయింపు నా చేతుల్లో లేదు

- కర్ణాటకలో కొత్త ప్రభుత్వంలో మొదలైన విభేదాలు
- మంత్రి పదవికి రాజీనామా చేసిన సీనియర్ నేత రామలింగారెడ్డి
- బెంగళూరు అభివృద్ధి శాఖ దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తి
- ఇది అధిష్ఠానం నిర్ణయమని స్పష్టం చేసిన సీఎం డీకే శివకుమార్
- రామలింగారెడ్డితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని వెల్లడి

- మిగతా 2లో

యుద్ధానికి ముగింపు పలుకుదాం.. పుతిన్‌కు జెలెన్‌స్కీ బహిరంగ లేఖ

- యుద్ధాన్ని ముగించేందుకు నేరుగా చర్చలు జరపాలని ప్రతిపాదన
- లేఖను పుతిన్ చదివారని వెల్లడించిన క్రెమ్లిన్ ప్రతినిధి పెస్కోవ్
- చర్చలకు తాము సిద్ధంగానే ఉన్నామని రష్యా ప్రకటన
- స్విట్జర్లాండ్, టర్కీ వంటి దేశాల్లో భేటీకి జెలెన్‌స్కీ సూచన

పెన్ పవర్ డెస్క్:ఉక్రెయిన్-రష్యా యుద్ధానికి ముగింపు పలికే దిశగా అనూహ్య పరి ణామం చోటుచేసుకుంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో నేరుగా చర్చలు జరిపేందుకు సిద్ధమని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ

- మిగతా 2లో

తమిళనాడులో బీజేపీకి దెబ్బ మీద దెబ్బ..

అన్నామలై కోసం వైస్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ రాజీనామా

పెన్ పవర్ డెస్క్:తమిళనాడులో భారతీయ జనతా పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. ఆ పార్టీ మాజీ అధ్యక్షుడు అన్నామలై రాజీనామా త ర్వాత.. అదే బాటలో సీనియర్ లీడర్లు పార్టీని వీడుతున్నారు.

- మిగతా 2లో

కామారెడ్డి జిల్లాలో విషాదం.. నదిలో దిగి ముగ్గురి మృతి

- కామారెడ్డి జిల్లా మంజీరా నదిలో ఘోర ప్రమాదం
- స్నానానికి దిగి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి
- మృతులు అనిత (40), పావని (14), శివాని (13)గా గుర్తింపు
- ప్రమాదం నుంచి ఒకరిని సురక్షితంగా కాపాడిన స్థానికులు
- ఎల్లమ్మ గుడికి మొక్కులు తీర్చుకోవడానికి వెళ్లగా ఘటన

పెన్ పవర్ డెస్క్:కామారెడ్డి జిల్లాలో తీవ్ర విషాదం చోటుచే సుకుంది. మంజీరా నదిలో స్నానానికి దిగి ఒకే కుటుంబానికి

- మిగతా 2లో

పెన్ పవర్

శనివారం 6 జూన్ 2026

యుద్ధానికి ముగింపు పలుకుదాం.. పుతిన్‌కు జెలెన్‌స్కీ బహిరంగ లేఖ

- మొదటి పేజీ తరువాయి

ప్రతిపాదించారు. ఈ మేరకు ఆయన పుతిన్‌కు రాసిన ఒక బహిరంగ లేఖను పుతిన్ స్వీకరించి, పూర్తిగా చదివినట్లు రష్యా అధ్యక్ష కార్యాలయం (క్రెమ్లిన్) అధికారికంగా వెల్లడించింది. రష్యా అగ్రశ్రేణి వార్తా సంస్థ 'టాస్' కథనం ప్రకారం, సెయింట్ పీటర్స్‌బర్గ్ అంతర్జాతీయ ఆర్థిక ఫోరమ్ సదస్సు సందర్భంగా పుతిన్ ప్రెస్ సెక్రటరీ డిమిత్రి పెస్కోవ్ ఈ విషయాన్ని ధృవీకరించారు."మన మధ్య ప్రత్యక్ష చర్చల ద్వారా ఈ యుద్ధానికి ముగింపు పలుకుదాం. ఇందుకోసం నేను ఒక సమావేశాన్ని ప్రతిపాదిస్తున్నాను" అని జెలెన్‌స్కీ తన లేఖలో పేర్కొన్నారు. "యూరప్ దృష్టి మళ్లీ ఈ యుద్ధంపై పడే వరకు వేచి చూడటం సరికాదు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ శాంతి చర్చలకు ఆతిథ్యం ఇచ్చేందుకు స్విట్జర్లాండ్, టర్కీ, అరబ్ దేశాలు ముందుకు రావాలని ఆయన సూచించారు. చర్చలకు స్పష్టమైన తేదీని నిర్ణయించుకోవాలని కూడా ప్రతిపాదించారు.చర్చలు జరిగేంత కాలం పూర్తిస్థాయి కాల్పుల విరమణకు ఉక్రెయిన్ సిద్ధంగా ఉందని జెలెన్‌స్కీ తన లేఖలో హామీ ఇచ్చారు. "ఇది ప్రామాణికమైన పద్ధతి. ఒకరితో ఒకరు మాట్లాడుకోవడానికి నిజమైన నిశ్శబ్దాన్ని నెలకొల్పడమే ఉత్తమ మార్గం. ఇది కేవలం ప్రయత్నం కాదు, మీకు నిజంగా ఆసక్తి ఉంటే ఇది నిజమైన కాల్పుల విరమణ అవుతుంది" అని ఆయన వివరించారు. ఈ లేఖపై ప్రపంచ దేశాల నేతల నుంచి వచ్చిన స్పందనల గురించి కూడా పుతిన్‌కు తెలియజేశామని పెస్కోవ్ తెలిపారు.ఈ పరిణామంపై పెస్కోవ్ స్పందిస్తూ, చర్చలను పునఃప్రారంభించాలని రష్యా కోరుకుంటోందని అన్నారు. "ప్రస్తుతం నెలకొన్న స్తబ్ధత త్వరలోనే ముగుస్తుందని, చర్చలు మళ్లీ మొదలవుతాయని ఆశిస్తున్నాం. ఇప్పటికే అమెరికాతో పలు మార్గాల్లో సంప్రదింపులు జరుపుతున్నాం" అని ఆయన తెలిపారు. "పుతిన్ చర్చలకు ఎప్పుడూ సిద్ధంగానే ఉంటారు. రష్యాతో మాట్లాడకూడదనే తమ వైఖరిని యూరప్ దేశాలు విడిచిపెడితే, వారు కేవలం ఫోన్ చేసి మాట్లాడితే సరిపోతుంది" అని పెస్కోవ్ వ్యాఖ్యానించారు. అయితే, ఉక్రెయిన్‌తో వివాదం చాలా సంక్లిష్టమైనదని, అది అంత సులభంగా పరిష్కారమయ్యేది కాదని కూడా ఆయన అభిప్రాయపడినట్లు టాస్ నివేదించింది.

తమిళనాడులో బీజేపీకి దెబ్బ మీద దెబ్బ.. అన్నామలై కోసం వైస్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ రాజీనామా

- మొదటి పేజీ తరువాయి

లేటెస్టుగా 2026 జూన్ 05న.. పార్టీ వైస్ ప్రసిడెంట్ కరు నాగరాజన్ బీజేపీకి రాజీనామా చేశారు. తన వైస్ ప్రసిడెంట్ పదవికి రాజీనామాచేసిన ఆయన.. పార్టీ అధిష్టానానికి రాజీనామా లేఖ పంపనున్నట్లు తెలిపారు. అన్నామలైని చెన్నై ఎయిర్ పోర్టులో కలిసిన ఆయన.. ఆయనకు మద్దతుగా ఆయనతోనే ఉంటానని ప్రకటించారు.మరోవైపు స్టేట్ సెక్రటరీ సుమతీ వెంకటేష్ కూడా పార్టీకి రాజీనామా చేశారు. చాలా జాగ్రత్తగా ఆలోచించాకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పార్టీ వీడుతున్నందుకు చాలా బాధపడుతున్నట్లు తెలిపారు. తమిళ రాజకీయాల్లో నాగరాజన్ ప్రముఖ పేరున్న నేత. టీవీ డిబేట్లలో పార్టీ వాయిస్ ను వినిపిస్తూ పాపులర్ అయ్యారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో మైలాపూర్, 2017 లో ఆర్కే నగర్ ఉప ఎన్నికల్లో పోటీ చేశారు. రెండు చోటా భారీ తేడాతో ఓడిపోయారు. 2017 బైపోల్స్ లో ఏఎంఎంకే చీఫ్? దినకరన్ గెలవగా.. నాగరాజన్ నోటా కంటే తక్కువ ఓట్లు తెచ్చుకున్నారు.

అన్నామలై రాజీనామా:

తమిళనాడు బీజేపీ ఫైర్‌బ్రాండ్, ఆ పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అన్నామలై తన పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ద్రవిడ రాజకీయాలలో బీజేపీకి ఆశాకిరణంలా కనిపించిన అన్నామలై.. అక్కడ ఊహించినంత ఊపు తేలేకపోయారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో పార్టీ ఘోర పరాజయం పాలైంది. అయితే పార్టీ అధ్యక్ష పదవి నుంచి తప్పించినందుకా లేక కాశాయ రాజకీయాలు అక్కడ నడవటం లేదనో కానీ.. సొంత కుంపటి పెట్టుకునేందుకు సిద్ధమైన అన్నమలై..రాజీనామా చేయడం దేశ రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. ఆయన రాజీనామాకు అధిష్టానం సైతం ఆమోదం తెలిపింది. కర్ణాటక కేడర్‌కు చెందిన మాజీ ఐపీఎస్ అధికారి అయిన అన్నామలై.. పోలీస్ ఉద్యోగానికి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. పార్టీ అధిష్టానం ఆయనపై నమ్మకంతో అతి తక్కువ కాలంలోనే తమిళనాడు బీజేపీ అధ్యక్ష బాధ్యతలను అప్పగించింది.బీజేపీ పార్టీకి రాజీనామా చేసిన కె.అన్నామలై.. కొత్త రాజకీయ పార్టీ పెడుతున్నట్లు ప్రకటించారు. తమిళనాడు రాజకీయాల్లో కొత్త పార్టీ అవసరం ఉందని.. కామన్ మ్యాన్ పాలిటిక్స్ రావాల్సి ఉందని.. ఆ దిశగానే రాజకీయ పార్టీ ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు . రాబోయే 2029 పార్లమెంట్ ఎన్నికల్లోనూ పోటీ చేస్తామని.. ఆ తర్వాత 2031లో జరగబోయే తమిళనాడు ఎన్నికల్లో అన్ని స్థానాలకు పోటీ చేస్తామన్నారాయన. ఈ ఐదేళ్లలో రాజకీయ పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేస్తానని స్పష్టం చేశారు అన్నామలై.

కామారెడ్డి జిల్లాలో విషాదం.. నదిలో దిగి ముగ్గురి మృతి

- మొదటి పేజీ తరువాయి

చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన బాన్సువాడ మండల పరిధిలో శుక్రవారం జరిగింది.వివరాల్లోకి వెళితే.. పిట్లం మండలం మంగళ్ కిష్టాపూర్ గ్రామానికి చెందిన నలుగురు కుటుంబ సభ్యులు బాన్సువాడ మండలం బుడిమి సమీపంలోని ఎల్లమ్మ ఆలయానికి మొక్కులు చెల్లించుకోవడానికి వెళ్లారు. దర్శనం అనంతరం దగ్గరలోని మంజీరా నదిలో పుణ్యస్నానం చేసేందుకు దిగారు. అయితే, నీటి లోతు, ప్రవాహం ఎక్కువగా ఉండటంతో వారు అదుపుతప్పి గల్లంతయ్యారు.వారి అరుపులు విన్న స్థానికులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో భాను ప్రసాద్ అనే వ్యక్తిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చగలిగారు. కానీ, అప్పటికే అనిత (40), ఆమె కుమార్తెలు పావని (14), శివాని (13) నీట మునిగి మృతి చెందారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, స్థానికుల సహాయంతో మృతదేహాలను వెలికితీశారు. ఒకే కుటుంబంలో తల్లి, ఇద్దరు కుమార్తెలు మరణించడంతో వారి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

భారత్‌తో కలిసి ఎస్‌యూ-57 ఫైటర్ జెట్ రూపొందించడానికి సిద్ధం

- మొదటి పేజీ తరువాయి

సంబంధించిన పూర్తి సాంకేతికతను బదిలీ చేసేందుకు ఎలాంటి ఆంక్షలు విధించబోమని ఆయన స్పష్టం చేశారు. గురువారం రాత్రి అంతర్జాతీయ వార్తా సంస్థల ప్రతినిధులతో మాట్లాడిన సందర్భంగా పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రస్తుతం అందుబాటులో ఉన్న యుద్ధ విమానాల్లో ఎస్‌యూ-57 అత్యుత్తమమైనదని నేను భావిస్తున్నాను. ఈ ఐదో తరం విమానాన్ని సంయుక్తంగా అభివృద్ధి చేద్దామని భారత మిత్రులకు మేం ప్రతిపాదించాం. ఈ విషయంలో కలిసి పనిచేయడానికి రష్యా సిద్ధంగా ఉంది, దీనిపై ఎటువంటి పరిమితులు ఉండవు" అని పుతిన్ వివరించారు.ప్రస్తుతం భారత్ 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమంలో భాగంగా స్వదేశీ పరిజ్ఞానంతో ఐదో తరం ఫైటర్ జెట్ 'అడ్వాన్స్‌డ్ మల్టీరోల్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్' (ఏఎంసీఏ)ను అభివృద్ధి చేస్తోంది. అయితే, ఈ ప్రాజెక్టు 2035 నాటికి గానీ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చే అవకాశం లేదు. ఈ నేపథ్యంలో, మధ్యంతర అవసరాల కోసం రెండు స్క్వాడ్రన్ల (సుమారు 36) ఎస్‌యూ-57 విమానాలను కొనుగోలు చేసే దిశగా భారత ప్రభుత్వం యోచిస్తోంది. గతంలోనే భారత్, రష్యా కలిసి ఐదో తరం ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టును చేపట్టినప్పటికీ, సుమారు 30 బిలియన డాలర్ల భారీ వ్యయం కారణంగా 2021లో అది నిలిచిపోయింది. ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో రష్యా నుంచి ఆయుధాల సరఫరాలో జాప్యం జరుగుతుండటంతో భారత్ ఇతర దేశాల వైపు కూడా దృష్టి సారిస్తోంది. ఈ తరుణంలో పుతిన్ చేసిన తాజా ప్రతిపాదన ప్రాధాన్యత సంతరించుకుంది. 'మేక్ ఇన్ ఇండియా' నిబంధనలకు అనుగుణంగా భారత్‌లోనే విమానాల తయారీ, పూర్తి సాంకేతిక పరిజ్ఞాన బదిలీతో పాటు భారతీయ ఆయుధాలను ఈ విమానాలకు అనుసంధానించే వెసులుబాటు కూడా ఈ ప్రతిపాదనలో ఉన్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి.

ఆంధ్రా రొయ్య.. ప్రపంచస్థాయికి వెళ్లాలి: విశాఖ ఆక్వా సదస్సులో చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ దార్శనికతను, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు.
భారతదేశ సముద్ర ఆహార ఉత్పత్తిలో, ఎగుమతుల్లో ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే అగ్రస్థానంలో ఉందని చంద్రబాబు గణాంకాలతో వివరించారు. "దేశ మొత్తం చేపల ఉత్పత్తిలో ఏపీ వాటా 28 శాతం, రొయ్యల ఉత్పత్తిలో ఏకంగా 66 శాతం మనదే. దేశ సముద్ర ఆహార ఎగుమతుల ద్వారా వచ్చే ఆదాయంలో 38 శాతం, అంటే సుమారు రూ.28,000 కోట్లకు పైగా ఏపీ నుంచే సమకూరుతోంది. ప్రపంచ సీ-ఫుడ్ వ్యాపారంలో భారత్ వాటా కేవలం 5 శాతమే ఉంది. దీన్ని పెంచడానికి అపార అవకాశాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందితే, దేశ ఎగుమతులు కూడా వృద్ధి చెందుతాయి" అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో ఆక్వా రంగం సమగ్రాభివృద్ధికి ఒక బృహత్ ప్రణాళికను చంద్రబాబు ప్రకటించారు. అమరావతి, భీమవరం, కాకినాడ, విశాఖపట్నం, కృష్ణపట్నం, నెల్లూరు ప్రాంతాలను కలుపుతూ ఒక 'ఆక్వా కారిడార్' అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. "ఈ కారిడార్‌లో పరిశోధన, ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, ఆధునిక టెక్నాలజీతో కూడిన ఒక సమగ్ర ఎకో సిస్టం ఏర్పాటు చేస్తాం. అతి తక్కువ వ్యయంతో అత్యధిక ఉత్పత్తి సాధించడమే మా లక్ష్యం. 'పాండ్ టు పోర్టు, ఫార్మర్ టు గ్లోబల్ కన్స్యూమర్' అనే విధానంతో ముందుకు సాగుతాం" అని తెలిపారు. 'ఆంధ్రా రొయ్య.. ఇండియా సీ-ఫుడ్' అనే బ్రాండ్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఆక్వా రంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు రాష్ట్రం పూర్తి సహకారం అందిస్తుందని చంద్రబాబు హామీ ఇచ్చారు. కేంద్ర మత్స్య శాఖ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటుకు 15 రోజుల్లోగా అవసరమైన స్థలాన్ని కేటాయిస్తామని ప్రకటించారు. కాకినాడ పోర్టు ఆధునికీకరణకు కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ హామీ ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. మెగా సీ-ఫుడ్ ప్రాసెసింగ్ పార్కుల ఏర్పాటుకు కేంద్రం సహకరిస్తోందని గుర్తుచేశారు.
ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై చంద్రబాబు ప్రశంసల వర్షం కురిపించారు. "21వ శతాబ్దం నరేంద్ర మోదీదే. సరైన సమయంలో దేశానికి దొరికిన సరైన నేత ఆయన. భవిష్యత్తులో భారత దేశాన్ని అగ్రస్థానంలో నిలపడానికి ప్రధాని మోదీ అద్భుతంగా కృషి చేస్తున్నారు. ఆయనను మరింత బలపర్చాల్సిన అవసరం ఉంది" అని చంద్రబాబు అన్నారు. ఈ సమావేశానికి తాను సైకిల్‌పై వచ్చానని, సైక్లింగ్ ద్వారా ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఖర్చులు కూడా తగ్గుతాయని సూచించారు. ఆక్వా ఉత్పత్తుల్లో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుందని, ప్రజలు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

జనసేన పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా లింగమనేని రమేష్...

జనసేన పార్టీకి కేటాయించిన రాజ్యసభ స్థానానికి అభ్యర్థిగా పారిశ్రామికవేత్త లింగమనేని రమేష్ పేరును పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అధికారికంగా ప్రకటించారు. శుక్రవారం సాయంత్రం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. లింగమనేని రమేష్ శనివారం మధ్యాహ్నం తన నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్నారు.
రమేష్ 2015 నుంచి పవన్ కల్యాణ్‌తో, జనసేన పార్టీతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధికి సామాజిక వర్గాల మధ్య సఖ్యత, సోషల్ ఇంజినీరింగ్ అవసరమనే పవన్ ఆలోచనా విధానానికి ఆకర్షితులై ఆయనకు వెన్నుదన్నుగా నిలిచినట్లు పార్టీ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.2019 ఎన్నికల్లో పార్టీకి ప్రతికూల ఫలితాలు వచ్చినప్పటికీ, రమేష్ పార్టీ సిద్ధాంతాలపై, పవన్ కల్యాణ్ నాయకత్వంపై పూర్తి విశ్వాసంతో నిలిచారని జనసేన తెలిపింది. ఎన్నో ఒత్తిళ్లు, సవాళ్లు ఎదురైనా పార్టీకి అండగా నిలిచిన వారికి కుల, మతాలు పరిగణనలోకి తీసుకోకుండా నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం ఇవ్వాలనే సూత్రం ప్రకారమే ఈ ఎంపిక జరిగినట్లు స్పష్టం చేసింది. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచినందుకే ఆయనకు ఈ అవకాశం కల్పించినట్లు పార్టీ వర్గాలు వివరించాయి.

డీఎస్సీపై ప్రభుత్వం ఫుల్ క్లారిటీ.. హారిజాంటల్ రిజర్వేషన్‌పై సుదీర్ఘ వివరణ

ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీ నియామకాలపై అభ్యర్థులు, మీడియా, సోషల్ మీడియాలో వ్యక్తమవుతున్న సందేహాలు, ఆరోపణలపై ప్రభుత్వం పూర్తిస్థాయిలో వివరణ ఇచ్చింది. పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్, శాప్ ఎండీ భరణి తదితర ఉన్నతాధికారులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ప్రతి నియామకం నిబంధనల మేరకే జరిగిందని, ఎక్కడా ఎలాంటి అక్రమాలకు తావులేదని తేల్చిచెప్పారు. ముఖ్యంగా, హారిజాంటల్ రిజర్వేషన్ విధానంపై చాలా మందికి సరైన అవగాహన లేకపోవడం వల్లే ఈ అపోహలు తలెత్తుతున్నాయని వారు పేర్కొన్నారు.

వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్లు అంటే ఏమిటి?

ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో రెండు రకాల రిజర్వేషన్లు అమలవుతాయని అధికారులు వివరించారు. అవి వర్టికల్ (నిలువు) మరియు హారిజాంటల్ (అడ్డం) రిజర్వేషన్లు.
వర్టికల్ రిజర్వేషన్: ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వంటి సామాజిక వర్గాలకు కల్పించే రిజర్వేషన్‌ను వర్టికల్ రిజర్వేషన్ అంటారు. దీనికోసం 100 పాయింట్ల రోస్టర్ విధానం అమల్లో ఉంటుంది. ఇందులో ప్రతి కేటగిరీకి నిర్దిష్ట రోస్టర్ పాయింట్లు కేటాయించి ఉంటాయి. ఈ కేటగిరీలకు చెందిన అభ్యర్థులు మెరిట్ ఆధారంగా ఓపెన్ కేటగిరీలో కూడా పోటీ పడవచ్చు. దీనివల్ల కొన్నిసార్లు ఆయా వర్గాలకు నిర్దేశించిన శాతం కంటే ఎక్కువ మంది ఎంపికయ్యే అవకాశం ఉంటుంది.
హారిజాంటల్ రిజర్వేషన్: మహిళలు, దివ్యాంగులు, మాజీ సైనికోద్యోగులు, క్రీడాకారులు వంటి ప్రత్యేక కేటగిరీలకు కల్పించేది హారిజాంటల్ రిజర్వేషన్. సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం, ఈ కేటగిరీలకు నిర్దిష్ట రోస్టర్ పాయింట్లు ఉండవు. మొత్తం నియామకాల్లో నిర్దేశిత శాతం (ఉదాహరణకు మహిళలకు 33.3%) ఉండేలా చూడటమే దీని ఉద్దేశం.
పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్ ఈ విధానాన్ని ఒక బస్సు ఉదాహరణతో సులభంగా వివరించారు. "ఒక బస్సులో 100 మంది ప్రయాణికులను ఎక్కించాలనుకుంటే, అందులో 33 మంది మహిళలు తప్పనిసరిగా ఉండాలి. లైన్‌లో ఉన్నవారిని వరుసగా ఎక్కిస్తున్నప్పుడు, మొదటి 66 మందిలోనే 33 మంది మహిళలు ఉంటే, మిగతా సీట్లను లైన్ ప్రకారం భర్తీ చేస్తాం. ఒకవేళ అలా జరగకపోతే, 66 మంది తర్వాత లైన్‌ను ఆపి, చివర్లో ఉన్న మహిళలను ముందుకు పిలిచి బస్సు ఎక్కిస్తాం. అప్పుడు లైన్‌లో ముందున్న పురుషులు అన్యాయం జరిగిందంటే కుదరదు. ఎందుకంటే రిజర్వేషన్ విధానం అదే" అని ఆయన స్పష్టం చేశారు.

జీవో 77 అమలు, సుప్రీంకోర్టు ఆదేశాలు

గతంలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా హారిజాంటల్ రిజర్వేషన్ కేటగిరీలకు వర్టికల్ విధానంలోనే రోస్టర్ పాయింట్లు కేటాయించేవారని, అయితే సుప్రీంకోర్టు పలు తీర్పులలో (అనిల్ గుప్తా కేసు, రాజేష్ కుమార్ దరియా కేసు) ఈ విధానం సరికాదని స్పష్టం చేసిందని అధికారులు తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర నిబంధనలను మార్చేందుకు ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది.
ఆ కమిటీ సిఫార్సుల మేరకు 2023 ఆగస్టు 2న జీవో 77 జారీ చేయబడింది. ఈ జీవో ప్రకారమే మహిళలు, దివ్యాంగులు, మాజీ సైనికోద్యోగులు, క్రీడాకారుల కోటాను హారిజాంటల్ విధానంలో భర్తీ చేశారు. డీఎస్సీ-2024 ఈ జీవో తర్వాత జరిగిన మొదటి పెద్ద నియామక ప్రక్రియ కావడంతో, అభ్యర్థుల్లో గందరగోళం నెలకొందని వారు అభిప్రాయపడ్డారు.

అభ్యర్థుల ఆరోపణలు - అధికారుల వివరణ

గత కొద్దిరోజులుగా మీడియా, సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న సుమారు 26 కేసులను అధికారులు ఉదాహరణలుగా తీసుకుని వివరణ ఇచ్చారు.
కాల్ లెటర్ వచ్చినా ఉద్యోగం రాలేదు: కాల్ లెటర్ కేవలం సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసమేనని, అది ఉద్యోగ నియామకానికి హామీ కాదని ప్రతి కాల్ లెటర్‌లో స్పష్టంగా పేర్కొన్నామని తెలిపారు. 1:1 పద్ధతిలో వెరిఫికేషన్‌కు పిలిచినప్పుడు, కొన్ని ప్రత్యేక కేటగిరీలలో (ఉదా: దివ్యాంగులు) అర్హులైన అభ్యర్థులు చివరి నిమిషంలో అందుబాటులోకి వస్తే, మెరిట్ జాబితాలో మార్పులు జరగడం సహజమని, దానివల్ల మొదట పిలిచిన వారికి అవకాశం కోల్పోయే పరిస్థితి రావచ్చని వివరించారు.
తక్కువ ర్యాంకు వారికి ఉద్యోగం: ఇది పూర్తిగా హారిజాంటల్ రిజర్వేషన్ అమలు వల్లే జరిగిందని స్పష్టం చేశారు. ఒక కేటగిరీలో (ఉదా: బీసీ-ఏ) మహిళా అభ్యర్థులు నిర్దేశిత సంఖ్యలో లేనప్పుడు, మెరిట్ జాబితాలో చివరన ఉన్న పురుష అభ్యర్థిని తొలగించి, ఆ కేటగిరీకి చెందిన మహిళా అభ్యర్థికి (ర్యాంకుతో సంబంధం లేకుండా) అవకాశం కల్పించడం జరిగిందన్నారు.
స్పోర్ట్స్ కోటా వివాదాలు: స్పోర్ట్స్ కోటా ఎంపిక ప్రక్రియను శాప్ (ఖూఖూ) ఎండీ వివరించారు.
సర్టిఫికెట్ల ప్రామాణికత: క్రీడా సర్టిఫికెట్లను ప్రభుత్వం కాకుండా, సంబంధిత క్రీడా సంఘాలు, సమాఖ్యలు జారీ చేస్తాయని, వాటి ప్రామాణికతను నిర్ధారించుకున్న తర్వాతే పరిగణనలోకి తీసుకున్నామని తెలిపారు.ఆన్‌లైన్ దరఖాస్తే అంతిమం: అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ఏ సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేశారో వాటిని మాత్రమే పరిగణనలోకి తీసుకున్నామని స్పష్టం చేశారు. జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించినా, ఆన్‌లైన్‌లో ఆ సర్టిఫికెట్‌ను అప్‌లోడ్ చేయని ఒక అభ్యర్థి కేసును ఉదాహరణగా చూపారు.ప్రాధాన్యతా క్రమం: జీవో 4 ప్రకారం ఒలింపిక్స్ నుంచి రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌షిప్ వరకు ప్రాధాన్యత ఉంటుందని, ఆ క్రమంలోనే ఎంపికలు జరిగాయని వివరించారు. టీమ్ ఈవెంట్ల కంటే వ్యక్తిగత ఈవెంట్లకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.
ఇతర కారణాలు: సరైన భాషా అర్హతలు లేకపోవడం (తెలుగు మీడియం పోస్టుకు తెలుగు సబ్జెక్టు చదవకపోవడం), మెడికల్ బోర్డు నిర్ధారణలో దివ్యాంగ శాతం 40% కంటే తక్కువగా ఉండటం వంటి కారణాలతో కొందరిని అనర్హులుగా ప్రకటించామని తెలిపారు.

పారదర్శకతే మా విధానం

మొత్తం 16,347 పోస్టులకు గాను 15,941 మంది అభ్యర్థులను ఎంపిక చేశామని, ప్రతి ఎంపిక నిబంధనల మేరకే జరిగిందని అధికారులు పునరుద్ఘాటించారు. ఎంపికైన వారి జాబితాలు, వారికి వచ్చిన మార్కులు, కేటగిరీ వివరాలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయని, ఎవరికైనా సందేహాలుంటే కమిషనర్ కార్యాలయంలో సంప్రదించవచ్చని సూచించారు. భవిష్యత్తులో జరిగే టెట్, డీఎస్సీ పరీక్షలకు ముందు హారిజాంటల్ రిజర్వేషన్ విధానంపై అభ్యర్థులకు పూర్తి అవగాహన కల్పించేందుకు 'తరచుగా అడిగే ప్రశ్నలు' వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చారు

మంత్రులకు శాఖల కేటాయింపు నా చేతుల్లో లేదు

కర్ణాటకలో డీకే శివకుమార్ నేతృత్వంలోని నూతన ప్రభుత్వంలో అప్పుడే అసమ్మతి సెగలు మొదలయ్యాయి. తాను ఆశించిన బెంగళూరు అభివృద్ధి శాఖ దక్కలేదన్న అసంతృప్తితో సీనియర్ మంత్రి ఆర్. రామలింగారెడ్డి తన పదవికి రాజీనామా చేయడం తెలిసిందే. అయితే, శాఖల కేటాయింపు తన చేతుల్లో లేదని, అది పూర్తిగా కాంగ్రెస్ అధిష్ఠానం పరిధిలోని అంశమని ముఖ్య మంత్రి డీకే శివకుమార్ స్పష్టం చేశారు.ఇటీవలే ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన డీకే శివకుమార్‌కు ఈ పరిణామం తొలి సవాల్‌గా మారింది. ఎనిమిది సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన రామలింగారెడ్డి, తనకు కేటాయించిన జలవనరుల శాఖ పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ శుక్రవారం ఉదయం రాజీనామా చేశారు. గతంలో తనకు బెంగళూరు అభివృద్ధి శాఖను కేటాయిస్తానని డీకే శివకుమార్ హామీ ఇచ్చారని, కానీ ఇప్పుడు ఆ శాఖను కృష్ణ బైరేగౌడకు కేటాయించారని ఆయన పేర్కొన్నారు. ఈ అంశంపై స్పందించిన సీఎం డీకే శివకుమార్, రామలింగారెడ్డికి హామీ ఇచ్చిన మాట వాస్తవమేనని అంగీకరించారు. "నేను నా వంతు ప్రయత్నం చేశాను, కానీ తుది నిర్ణయం అధిష్ఠానం తీసుకుంది. ఆయన నా మిత్రుడు, స్వయంగా వెళ్లి ఆయనతో మాట్లాడతాను" అని శివకుమార్ తెలిపారు. మరోవైపు, రామలింగారెడ్డి తన రాజీనామా లేఖపై బహిరంగంగానే సంతకం చేశారు. తనకు పదేపదే అవమానం జరుగుతోందని, ఆత్మసాక్షికి విరుద్ధంగా పనిచేయలేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, తాను పార్టీలోనే కొనసాగుతానని, కేవలం మంత్రి పదవికి మాత్రమే రాజీనామా చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ వివాదంలో కాంగ్రెస్ అధిష్ఠానం జోక్యం చేసుకుని ఆయనను బుజ్జగించే ప్రయత్నాలు చేస్తోందని, ఒకవేళ ఆయన మెత్తబడకపోతే రాజీనామాను ఆమోదించే దిశగా యోచిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ రాజకీయ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు పార్టీ అగ్రనేతలు ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారు.

కేరళను ముంచెత్తుతున్న భారీ వర్షాలు..

జూన్ 4న కేరళను పలకరించిన నైరుతి రుతుపవనాలు ఒక్కసారిగా ఉగ్రరూపం దాల్చాయి. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తుండటంతో భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఈ సీజన్‌లో తొలిసారిగా రెడ్ అలర్ట్ జారీ చేసింది. కేరళ ఉత్తర భాగంలోని ఐదు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న నివేదికల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.శుక్రవారం ఉదయం కోజికోడ్ తదితర ప్రాంతాల్లో బలమైన ఈదురు గాలుల ధాటికి చెట్లు నేలకూలాయి. శనివారం మలప్పురం, కోజికోడ్, వయనాడ్, కన్నూర్, కాసర్‌గడ్ జిల్లాల్లో 24 గంటల వ్యవధిలో 20 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. మరికొన్ని జిల్లాలకు ఆదివారం కూడా ఈ హెచ్చరికలు వర్తిస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది.మరోవైపు ఇడుక్కి, త్రిస్సూర్, ఎర్నాకుళం, కొట్టాయం, పాలక్కాడ్, పతనంతిట్ట జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, అలప్పుజ, కొల్లం, తిరువనంతపురం జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తూ, ఉరుములతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.
సాధారణ తేదీ కంటే ఆలస్యంగా రుతుపవనాలు ప్రవేశించినప్పటికీ, వాటి తీవ్రత అధికంగా ఉండటంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు లేదా సహాయక శిబిరాలకు తరలివెళ్లాలని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది. పర్యాటక ప్రాంతాలు, నదులు, కొండ ప్రాంతాలకు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని హెచ్చరించింది. అత్యవసర సహాయం కోసం 1

పచ్చదనం పెంపుదలే పర్యావరణ పరిరక్షణకు మూలం : న్యాయమూర్తి రేణుకలత

బాపట్ల :(పెన్ పవర్) బాపట్ల పట్టణంలో నీ నరాల శెట్టి వారి పాలెంలో గల జిల్లా న్యాయస్థానం ప్రాంగణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బాపట్ల కోర్టు ఆవరణలో శుక్రవారం న్యాయ సేవా విభాగం ఆధ్వర్యంలో మొక్కల నాటటం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. రేణుకలత, బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు విన్నకోట సత్య ప్రసాద్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి జి.రేణుకలత మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మొక్కలు పెంచడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించి వాతావరణ సమతుల్యతను కాపాడవచ్చని తెలిపారు. పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి వ్యక్తి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. న్యాయ సేవా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాపట్ల బార్ అసోసియేషన్ సభ్యుల సహకారంతో కోర్టు ఆవరణలో మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఎండను గెలిచిన పర్యావరణ చైతన్య రథి.

బాపట్ల:(పెన్ పవర్) బాపట్లలో ప్రకృతి మాత నిలువెల్లా కాలుష్యపు కాకతో రగిలిపోతున్న వేళ, భానుడు నిప్పుల కుంపటిలా సెగలు గక్కుతున్న తరుణాన, ఆ పచ్చని ధారుత్రిని కాపాడుకోవాలనే తపనతో ఒక అద్భుత హరిత యజ్ఞం సాగింది. పర్యావరణ రక్షణ అనేది కేవలం నాలుగు గోడల మధ్య పలికే నినాదం కాదు, అది సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం సాగించాల్సిన నిబద్ధతతో కూడిన ప్రయాణమని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ నిరూపించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకృతిని, పర్యావరణాన్ని సంరక్షించుకోవాలని ఇచ్చిన పిలుపును ఒక పవిత్ర ఆశయంగా గుండెల్లో నింపుకుని, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన చేపట్టిన వినూత్న పర్యావరణ చైతన్య యాత్ర బాపట్ల చరిత్రలో ఒక సువర్ణాధ్యాయంగా నిలిచిపోయింది. మండుటెండలు నిప్పుల చెలిమెలై రోడ్లపై అగ్నిధారలు కురిపిస్తున్నా, ఆ వేడిని ఏమాత్రం లెక్కచేయక, స్వేద బిందువులనే సుమమాలలుగా మార్చుకుంటూ ఆయన జనంలోకి కదిలారు. శారీరక దృఢత్వానికి, పర్యావరణ పరిరక్షణకు సైకిల్ ప్రయాణమే అత్యుత్తమ మార్గమనే సందేశాన్ని ప్రజల గుండెల్లోకి బలంగా చొప్పించేందుకు, తన నివాసం నుండి సుమారు 15 కిలోమీటర్ల సుదీర్ఘ దూరం ఆయన సైకిల్‌పైనే పయనించారు. ఎండ తీవ్రతకు జనం ఇళ్ల నుండి బయటకు రావడానికే జంకుతున్న అటువంటి సమయంలో, ఒక ప్రజాప్రతినిధి స్వయంగా సైకిల్ తొక్కుతూ సాగించిన ఈ పచ్చని చైతన్య రథం దారిపొడవునా ప్రజల్లో సరికొత్త ఉత్సాహాన్ని, పర్యావరణ స్పృహను నింపింది. ఈ సుదీర్ఘ శ్రమకోర్చిన ప్రయాణం బాపట్ల మండలం వెదుళ్ళపల్లి గ్రామంలోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల ప్రాంగణానికి చేరుకోవడంతో ఒక పవిత్ర తీర్థయాత్రలా సుసంపన్నమైంది. అక్కడ మాటలు రాకపోయినా, మనసంతా నిష్కల్మషమైన ప్రేమున్న ఆ చిరునవ్వుల తోటలో, ఆశ్రమ పాఠశాల విద్యార్థుల కోలాహలం మధ్య ఎమ్మెల్యే పర్యావరణ ఉత్సవాల్లో పాల్గొన్నారు. సమాజానికి దూరంగా ఉండే ఆ మూగ బిడ్డల చేతులను ఆప్యాయంగా పట్టుకుని, వారిలో ఒకరిగా కలిసిపోయి, ఆయన స్వయంగా నేలను తవ్వి మొక్కలు నాటారు. ఆ పచ్చని మొక్కలు రేపటి వృక్షాలై ఆ నిరుపేద బిడ్డలకు చల్లని నీడను, ఈ జగత్తుకు ప్రాణవాయువును అందిస్తాయనే మధురమైన ఆశయంతో సాగిన ఈ కార్యక్రమం చూసేవారి కళ్లల్లో ఆనందబాష్పాలు నింపింది. ఈ హరితోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పలికిన ప్రతి మాట ఒక చైతన్య గీతంలా సాగింది. మన ప్రియతమ నాయకుడు చంద్రబాబు నాయుడు పర్యావరణ సంకల్పాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఇవాళ ఈ యాత్ర చేపట్టడం నా పూర్వజన్మ సుకృతం. రాబోయే తరాలకు మనం సంపాదించి ఇచ్చే నిజమైన ఆస్తి కేవలం అంతస్తులు, బ్యాంక్ బ్యాలెన్స్‌లు మాత్రమే కాదు... కాలుష్యం లేని స్వచ్ఛమైన గాలి, నిర్మలమైన నీరు, పచ్చని ప్రకృతి మాత్రమే. నేడు ఎండలు ఇంతగా విపరీతంగా పెరిగిపోవడానికి, సకాలంలో వర్షాలు కురవక రైతాంగం అల్లాడిపోవడానికి అడవుల వినాశనమే ప్రధాన కారణం. భూతాపం అనే రాక్షసుడిని అంతం చేయాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం ఒక్కటే శరణ్యం. కేవలం పర్యావరణ దినోత్సవం రోజే కాకుండా, ప్రతి ఒక్కరూ తమ జీవితంలో వచ్చే పుట్టినరోజులు, పెళ్లిరోజులు వంటి ప్రతి శుభకార్యాన్ని పురస్కరించుకుని కనీసం ఒక మొక్కనైనా నాటాలి. నాటడమే కాదు, అది వృక్షంగా మారి మనకు నీడనిచ్చేంత వరకు దాన్ని కన్నబిడ్డలా సంరక్షించే బాధ్యతను కూడా ప్రతి పౌరుడూ భుజాలకెత్తుకోవాలి" అని ఆయన పిలుపునిచ్చారు. మాటలు లేకపోయినా పర్యావరణంపై ఆ బధిర విద్యార్థులు చూపిన సామాజిక అవగాహన, వారి కళ్లల్లోని పచ్చని ఆశ సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ఆదర్శం కావాలని, బాపట్ల నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే పచ్చని, సుందరమైన నందనవనంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్న ఈ హరిత యజ్ఞం, బాపట్ల నేలపై పర్యావరణ రక్షణలో ఒక సరికొత్త విప్లవానికి నాంది పలికింది.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత..... సిస్టర్ విద్యా..

విజయవాడ, పెన్ పవర్, జూన్, 05, తాడేపల్లి మండలం డోలస్ నగర్ ఏరియాలోఉన్న డా. బి. ఆర్. అంబేద్కర్ బాలల పార్లమెంట్ గ్రూప్ పిల్లలతో గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సిస్టర్ విద్యా ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు,ఈ సందర్భంగా సిస్టర్ విద్యా చెట్లు నాటడం వల్ల మనుషులకు కలిగే ప్రయోజనాల గురించి,మానవ మనుగడకు,భూమిపై జీవకోటికి పర్యావరణ పరిరక్షణ ఎంతో అవసరం అని కాలుష్యాన్ని నివారించడం, సహజ వనరులైన నీరు,గాలి, భూమిని సంరక్షించడం దీని ముఖ్య ఉద్దేశ్యం అని ప్లాస్టిక్ వాడకం తగ్గించడం, చెట్లను నాటడం,మరియు పునరుత్పాదక ఇంధన వనరులను ఉపయోగించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అని పర్యావరణం అంటే మన చుట్టూ ఉన్న గాలి, నీరు, నేల, మరియు చెట్లతో కూడిన ప్రకృతి అని అర్థం అయితే మానవుడి స్వార్థం మరియు అభివృద్ధి పేరిట జరుగుతున్న వనరుల విధ్వంసం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోంది అని దీనిని కాపాడటానికి మనమందరం చేయి చేయి కలుపుదాం అని పిలుపునిచ్చారు తరువాత నీడనిచ్చే, పండ్ల నిచ్చే మొక్కలు నాటడం జరిగినది ఈ కార్యక్రమం లో సిబ్బంది అత్తోట పోతురాజు అంబేద్కర్ బాలల పార్లమెంట్ గ్రూప్ సబ్యులు తదితరులు పాల్గొన్నారు.

పసుమర్రు గ్రామంలో హెచ్ఐవీ, సుఖవ్యాధులపై అవగాహన సదస్సు

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 5 : పసుమర్రు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు, పల్నాడు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం (దిశ) పర్యవేక్షణలో లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో 'మొబలైజ్ ఎయిడ్స్ సురక్ష' కార్యక్రమం నిర్వహించారు. చిలకలూరిపేట మండలం పసుమర్రు గ్రామంలోని వెంకట నరేష్ ఎంటర్‌ప్రైజెస్‌లో ఐఈసీ కార్యక్రమం ద్వారా ప్రజలకు హెచ్ఐవీ/ఎయిడ్స్, సుఖవ్యాధులు (సిఫిలిస్), మరియు హెపటైటిస్-బి వ్యాధులపై ఐసిటిసి కౌన్సిలర్ ఎం. హనుమంతరావు అవగాహన కల్పించారు. ఈ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, వాటి నివారణోపాయాలను వివరించారు. అనంతరం గ్రామంలోని 43 మందికి ఉచిత రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ సూపర్‌వైజర్ మద్ది సురేష్, బి. నాగేశ్వరరావు, ఐసిటిసి ఎల్టీ వంశీ, క్లస్టర్ లింక్ వర్కర్ ఎం. మెర్సీ ఫ్లోరెన్స్, మరియు ఆశా కార్యకర్తలు జి. ఆదిలక్ష్మి, పి. మణి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
కృష్ణా జిల్లా । ఎన్.టి.ఆర్. జిల్లా । గుంటూరు జిల్లా । పల్నాడు జిల్లా । బాపట్ల జిల్లా

అమృతలూరు నిర్వహించిన పి జి ఆర్ ఎస్ కు 74 అర్జీలు

అర్జీదారుల తో మాట్లాడి సమస్యను పరిష్కారం చేయాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,ఐ. ఏ.ఎస్.,

అమృతలూరు:(పెన్ పవర్) శుక్రవారం అమృతలూరు మండల కేంద్రం లో నిర్వహించిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో అర్జీదారులు అందజేసిన సమస్యల అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. వన్ మంత్ ఫోర్ విజిట్స్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం వేమూరు నియోజకవర్గం పరిధిలోని అమృతలూరు మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,స్థానిక ఎమ్మెల్యే నక్క ఆనంద బాబు ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిస్కార వేదిక నిర్వహించి అర్జీదారుల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూశు క్రవారం అమృతలూరు మండల కేంద్రం లో నిర్వహించిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో అర్జీదారులు అందజేసిన 74 సమస్యల అర్జీలను ఈరోజే క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి వెంటనే పరిష్కరం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అంతకుముందు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పి జి ఆర్ ఎస్ నిర్వహిస్తున్న ఆర్యవైశ్య కళ్యాణ్ మండపం ఆవరణలో జిల్లా కలెక్టర్ మొక్కలను నాటారు. అనంతరం అమృతలూరు తహశీల్దార్ కార్యాలయం నుండి గతం లో పి జి ఆర్ ఎస్ లో అర్జీదారులు అందజేసిన సమస్యల కు సంబంధించి నేరుగా అర్జీదారుల తో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీ సమస్యల అర్జీల ను పరిశీలించడం జరిగిందని, మీ సమస్యలకు సంబంధించి పరిశీలించి పరిష్కరం చేయడం జరుగుతుందని అర్జీదారుల కు జిల్లా కలెక్టర్ చూవించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో బాగంగా శుక్రవారం అమృతలూరు మండలం,గోవాడ గ్రామం, హై స్కూల్ వద్ద ఉన్న అంకమ్మ చెరువు గట్టు పై మొక్కలు నాటి అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలని నాటి మొక్కలను సంరక్షించవలసిన బాధ్యత మొక్కల నాటిన వారి పై ఉందన్నారు. అనంతరం గోవాడ గ్రామం నందు ఏర్పాటు చేస్తున్న యం ఎస్ యం ఈ పార్క్ స్థలాన్ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట రేపల్లె ఆర్డీఓ బి.శ్రీదేవి, ఆర్ డ బి, డి ఈ అరుణ, తహశీల్దార్ కె.నెహ్రూ,యం పి డి ఓ. మారుతి శేషుమాంబ, పంచాయతీ సెక్రెటరీ గ్రామస్థలు తదితరులు ఉన్నారు.

పకృతి మనల్ని కాపాడుతుంది..

కర్లపాలెం: (పెన్ పవర్) కర్లపాలెంలో మనం పర్యావరణాన్ని కాపాడుదాం తద్వారా పకృతి మనల్ని కాపాడుతుంది అని కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీసురావు అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని కర్లపాలెం స్థానిక రెడ్ క్రాస్ ఆఫీస్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల జిల్లా యుటిఎఫ్ కోశాధికారి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించడంలో మనందరం పాత్ర వహించాలని అన్నారు. ఈ సందర్భంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా పోలీసురావు మాట్లాడుతూ మానవ మనుగడ ప్రకృతిపై ఆధారపడి ఉందని అలాంటి ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడుకొని భావితరానికి బాసటగా నిలవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు కాశిరెడ్డి, భాష, సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

యువత ఉపాధి లక్ష్యంగా జూన్ 16న మెగా జాబ్ మేళా

ప్రత్తిపాటి ఫౌండేషన్, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో భారీ ఉద్యోగ అవకాశాలు -- సద్వినియోగం చేసుకోవాలి ఈదర గిరీష్ బాబు



చిలకలూరిపేట, పెన్ పవర్, జూన్ 5: చిలకలూరిపేట : ఈ నెల 16వ తేదీన ప్రత్తిపాటి ఫౌండేషన్, ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రత్తిపాటి గార్డెన్స్‌లో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని చైతన్య ఎజైల్ స్కూల్ కరస్పాండెంట్ ఈదర గిరీష్ బాబు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల నిరుద్యోగ యువతి, యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొనాలని సూచించారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ తదితర విద్యార్హతలు కలిగిన వారు అర్హులని, కనీసం పదో తరగతి అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో ఈ మెగా జాబ్ మేళా నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

ఈ జాబ్ మేళాలో జోయాలుక్కాస్, డీమార్ట్, రిలయన్స్ జియో, టాటా క్యాపిటల్, కియా, ఐసుజు, ఎస్‌బీఐ కార్డ్, ఫ్లిప్‌కార్ట్, జెప్టో, క్వెస్, మహీంద్రా సీఐఈ, ఎంఆర్ఎఫ్ తదితర 40కు పైగా ప్రముఖ సంస్థలు పాల్గొంటున్నాయని తెలిపారు. వివిధ విభాగాల్లో 2,000కు పైగా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయనున్నందున యువత ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా, ఎంపికైన అభ్యర్థులకు అదే రోజు ఆఫర్ లెటర్లు అందజేయనున్నట్లు తెలిపారు. యువత ఈ అరుదైన అవకాశాన్ని కోల్పోకుండా పెద్ద సంఖ్యలో హాజరై తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఇలాంటి ఉపాధి కల్పన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ యువతకు అండగా నిలుస్తున్న ప్రత్తిపాటి పుల్లారావుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఆయన ఆధ్వర్యంలో మరెన్నో ప్రజోపయోగ కార్యక్రమాలు విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేఘనా ఆయిల్ అండ్ ఆగ్రో ప్రొడక్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్ వలేటి శ్రీనివాసరావు పాల్గొని, చిలకలూరిపేట నియోజకవర్గ నిరుద్యోగ యువత కోసం ఇంత పెద్ద ఎత్తున మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్న ప్రత్తిపాటి పుల్లారావుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. యువత ఉపాధి అవకాశాల కోసం చేపడుతున్న ఈ కార్యక్రమం ఎంతో అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. మెగా జాబ్ మేళాకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 7779858789, 7842747682, 9848793357, 7702921219 నంబర్లను సంప్రదించాలని చైతన్య ఎజైల్ స్కూల్ కరస్పాండెంట్ ఈదర గిరీష్ బాబు ఈ సందర్భంగా కోరారు.

ఫారెస్ట్ భూములను భద్రం చేయాలి

బాపట్ల:(పెన్ పవర్) బాపట్ల రిజర్వు ఫారెస్ట్ భూములు అన్యాక్రాంతం గాకుండా భద్రం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. 22ఏ నిషేధిత భూముల జాబితా నుంచి పట్టా భూములను తొలగించే ప్రక్రియపై జిల్లాస్థాయి కమిటీ సమావేశంస్థానిక కలెక్టరేట్ లో జరిగింది.కృష్ణా జిల్లాకు చెందిన వైల్డ్ లైఫ్ సాంక్చువరీ అడవి జంతువులు, పక్షులు వాటి సహజ నివాసాలను రక్షించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రకటించిన సంరక్షిత ప్రాంతం నిజాంపట్నం, రేపల్లె మండలాలలో ఉందని కలెక్టర్ చెప్పారు. ఇక్కడ వన్యప్రాణుల సంరక్షణకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. అవి ఆక్రమణలకు గురికాకుండా పరిరక్షించాల్సిన బాధ్యత రెవిన్యూ అధికారులపై ఉందని ఆయన స్పష్టం చేశారు. మడ అడవులను భద్రంగా ఉంచాలని ఆయన చెప్పారు. ప్రభుత్వ భూములపై పూర్తి అధికారాలు, బాధ్యత ఉన్న వ్యక్తులు రెవిన్యూ అధికారులేనన్నారు. ప్రభుత్వ భూముల్లో చెట్లు తొలగించాలంటే తహసిల్దార్, ఆర్డీఓ ల అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. టేక్ చెట్లు ఎక్కడ తొలగించినా అటవీ శాఖ అధికారుల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉందని స్పష్టం చేశారు. వాటిని పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. నిషేధిత భూముల జాబితా నుంచి పట్టా భూములను చట్టబద్ధంగా తొలగిస్తున్నామని కలెక్టర్ చెప్పారు. చిన్నగంజాం, వేటపాలెం, చీరాల, పర్చూరు, బాపట్ల, కర్లపాలెం, పీవీపాలెం, చెరుకుపల్లి, నగరం, కొల్లూరు మండలాల నుంచి వచ్చిన 47 అర్జీలను ఆయన విచారించారు.

ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించిన తదుపరి వెబ్ ల్యాండ్, ఈ భూమి వెబ్ సైట్, తదితరమైన రెవెన్యూ దస్త్రాలలో ఆ భూములకు సంబంధించిన వివరాలను జిల్లాస్థాయి కమిటీ పరిశీలించింది. నిశిత పరిశీలన తదుపరి 22ఏ నిషేధిత భూముల జాబితా నుంచి పట్టా భూములను తొలగిస్తూ కమిటీ తీర్మానించిందని కలెక్టర్ ప్రకటించారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ ఏడి శేషగిరిరావు, జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ అధికారి, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీవోలు గ్లోరియా, లవన్న, శ్రీదేవి, సంబంధిత మండలాల తహసిల్దార్ లు, డీటీలు, తదితరులు పాల్గొన్నారు.

హజ్ యాత్రికులకు ఘన స్వాగతం పలికిన రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హాజీ షేక్ హసన్ బాషా...

విజయవాడ, పెన్ పవర్, జూన్, 05, యాత్రికులు రాకముందే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హాజీ షేక్ హసన్ బాషా ముందస్తుగా గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నారు. విమానాశ్రయ అధికారులతో కలిసి యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. సౌదీ నుండి చేరుకున్న ముస్లిం సోదర సోదరీమణులను చైర్మన్ ఎంతో ఆప్యాయంగా పలకరించి, వారికి హజ్ ముబారక్ (శుభాకాంక్షలు) తెలియజేశారు. వారి క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. పవిత్రమైన హజ్ యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకుని వచ్చినందుకు అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ, యాత్రికులందరికీ హజ్ కమిటీ తరఫున శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ అండతోనే అద్భుత ఏర్పాట్లు: ఈ సందర్భంగా హజ్ కమిటీ చైర్మన్ హాజీ షేక్ హసన్ బాషా మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, ముస్లిం మైనారిటీల సంక్షేమం పట్ల ఆయనకున్న ప్రత్యేక శ్రద్ధ వల్లే హజ్ యాత్రికులకు ఈ స్థాయి లో అత్యుత్తమ సేవలు అందించడం సాధ్యమైందని కొనియాడారు. గత పాలనలో మైనారిటీలు ఎదుర్కొన్న ఇబ్బందులను తొలగించి, చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే హజ్ కమిటీని ఏర్పాటు చేసి, యాత్రికులకు అడుగడుగునా ఎలాంటి లోటుపాట్లు రాకుండా ప్రత్యేక నిధులు, సౌకర్యాలు కల్పించారని గుర్తుచేశారు. అదేవిధంగా, రాష్ట్ర యువ నాయకులు, మంత్రి నారా లోకేష్ కూడా హజ్ క్యాంప్ ఏర్పాట్లపై మరియు యాత్రికుల ప్రయాణ సౌకర్యాలపై నిరంతరం ప్రత్యేక శ్రద్ధ వహించారని హసన్ బాషా ప్రశంసించారు. యువత ఆలోచనలకు అనుగుణంగా మైనారిటీల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి లోకేష్ అందిస్తున్న అండదండలు మరువలేనివన్నారు. చంద్రబాబు నాయుడు సుపరిపాలనలో, లోకేష్ చొరవతో హజ్ కమిటీ సమన్వయంతో యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేశామని, అల్లాహ్ దయతో యాత్రికులంతా ఆరోగ్యంగా, సంతోషంగా తిరిగి రావడం చాలా ఆనందంగా ఉందని చైర్మన్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ సభ్యులు, ఇతర ముఖ్య నాయకులు మరియు యాత్రికుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాష్ట్ర హజ్ కమిటీ కార్యాలయం, ఆంధ్రప్రదేశ్...

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో యూత్ టైం బ్యాంక్ సేవలు ప్రారంభం...

విజయవాడ, పెన్ పవర్, జూన్, 05, జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మక ప్రారంభించిన యూత్ టైం బ్యాంక్ సేవలను 75వ రోజు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం లో ప్రారంభించినట్లు యువజన యువజన సంక్షేమ శాఖ ముఖ్యచారి నిర్వహణ అధికారి డాక్టర్ కొల్లేటి రమేష్ తెలిపారు. జిల్లాలో ప్రతిష్టాత్మంగా అమలవుతున్న యూత్ టైం బ్యాంకు సేవలు ప్రభుత్వ వైద్యశాల మరియు ప్రజా ఫిర్యాదులు వేదిక కలెక్టరేట్ లో 75 రోజులు పాటు నిర్గరామంగా కొనసాగుతున్నాయి. భక్తుల రద్దీరీత్యా భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీష ఐఏఎస్ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో నందు యూత్ టైం బ్యాంకు సేవలు ప్రారంభించాలని యువజన సంక్షేమ శాఖ ముఖ్యదారి నిర్వహణ అధికారిని ఆదేశించారు అందులో భాగంగా 75 వ రోజు యూత్ టైం బ్యాంకు సేవలను అమ్మవారి ఆలయంలో క్యూ ల నియంత్రణ, వికలాంగులకు సేవలు, వృద్ధుల సేవలు, చంటి బిడ్డ తల్లులకు సేవలు, తాగునీరు మరియు మజ్జిగ పంపిణీ, లగేజ్ నందు సేవలు, ప్రసాదాల పంపిణీ నందు సేవలు మొదలగు ఇతర సేవలను జిల్లా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అయిన ఎస్ఆర్కె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఆదిత్య డిగ్రీ కాలేజ్ మరియు ఎస్ఆర్ఆర్ సీనియర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సుమారు 60 మంది సేవలు అందించారు. సేవలను దేవస్థానం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ , ఆలయ సహాయకారి నిర్వహణ అధికారి మరియు పిఆర్ఓ గంగాధర్ ప్రారంభించి వాలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో యువజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి నన్ను కొల్లేటి రమేష్, యువజన సంక్షేమ శాఖ సూపర్‌ండెంట్ శ్రీనివాసరావు, అభిజ్ఞాన్ , తెలుగు అధ్యాపకులు డాక్టర్ భాను నాయక్, ఎన్ సునీల్ కుమార్, గోపీచంద్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు...

బాపట్ల డిఎస్పీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్

బాపట్ల:(పెన్ పవర్) బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ శుక్రవారం బాపట్ల సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సబ్ డివిజన్ పరిధిలో జరుగుతున్న వివిధ నేరాలు, శాంతిభద్రతల పరిస్థితులపై జిల్లా ఎస్పీ సమీక్షించారు. ముఖ్యంగా ప్రాంతాలవారీగా జరుగుతున్న నేరాల సరళిని, వాటిని పూర్తిగా కట్టడి చేయడానికి తీసుకుంటున్న ముందస్తు చర్యల గురించి ఆరాతీశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అసాంఘిక శక్తులపై కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. నేరాల నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని, రాత్రి సమయాల్లో గస్తీ మరింత ముమ్మరం చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును త్వరగా పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ప్రజలతో స్నేహపూర్వకంగా ఉండాలన్నారు. శిరోరక్ష ప్రాణ రక్ష కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ దారుణపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. హెల్మెట్ ధరించడం వలన కలిగే ఉపయోగాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. పోలీసులు చలానాలు విధిస్తారనే భయంతో కాకుండా, స్వతహాగా వారే బాధ్యత కలిగి ఉంటారు.

వేలము ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు, మచిలీపట్నం

ఇ.పి.నెం.17/2024, ఓ.యస్.నెం. 191/2022

బొందలపాటి రామకృష్ణారావు — **డి. హెచ్.ఆర్.**

ఎదిరి

బొందలపాటి రాజమ్మ మరియు ఇతరులు — **జె.డి.ఆర్.**

పై నెంబరు అమలులో జె.డి.ఆర్స్ తాలూకు యీ నెంబరు డిక్రీ బాకీ క్రింద జప్తుకాబడిన దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని శ్రీ కోర్టువారు a 22-06-2026 తేదీన ఉదయం గం.10.30 ని॥లకు పై కోర్టువారిచే వేలం జరుపబడును. సదరు వేలంలో పాల్గోనదలచినవారు కోర్టువారి ఎదుట పై తేదీన ఉదయం గం.10.30 ని॥లకు హాజరై వేలం పాటలో పాల్గోనవచ్చును.

అయిటం నెం.1- కృష్ణా జిల్లా, మచిలీపట్నం సబ్ డి॥ గూడూరు మండలం, మల్లవోలు గ్రామ పంచాయితీ ఏరియా, మల్లవోలు గ్రామ ఆర్.యస్. నెం. 916-1-ఎం-1 లో య.0-73 సెంట్లు మాగాణి భూమికి హద్దులు.

తూర్పు- **బొందలపాటి లక్ష్మి గారి భూమి**
దక్షిణం - **బొందలపాటి భానుచంద్ గారి భూమి**
పడమర - **రావి కస్తూరిబాయి గారి భూమి**
ఉత్తరము - **బొందలపాటి భానుచంద్ గారి భూమి**
యీ హద్దుల మధ్య య. 0-73 సెంట్లు లేదా 0.295 హెక్టార్లు మాగాణి భూమి మరియు

అయిటం నెం. 2 - కృష్ణా జిల్లా, మచిలీపట్నం సబ్ డి॥ గూడూరు మండలం, మల్లవోలు గ్రామ పంచాయితీ ఏరియా, మల్లవోలు గ్రామ ఆర్.యస్. నెం. 916-1-ఎం-1 లో య. 0-47 సెంట్లు ఆర్.యస్. నెం. 916-1-ఎం లో య. 0-26 సెంట్లు వెరశి రెండు నెంబర్ల దాఖలా య.0-73 సెంట్లు మాగాణి భూమికి హద్దులు.

తూర్పు - **బొందలపాటి లక్ష్మి గారి భూమి.**
దక్షిణం - **మురుగునీటి కాలువ**
పడమర - **బొందలపాటి భానుచంద్ మరియు బొందలపాటి రాజమ్మ గార్ల భూమి.**
ఉత్తరము - **బొందలపాటి భానుచంద్ గారి భూమి**
యీ హద్దుల మధ్య య.0-73 సెంట్లు లేదా 0.295 హెక్టార్లు మాగాణి భూమి మరియు

అయిటం నెం.3 - కృష్ణా జిల్లా, మచిలీపట్నం సబ్ డి॥ గూడూరు మండలం, మల్లవోలు గ్రామ పంచాయితీ ఏరియా, మల్లవోలు గ్రామ ఆర్.యస్. నెం. 916-1-ఎం లో య.0-73 సెంట్లు మాగాణి భూమికి హద్దులు.

తూర్పు - **బొందలపాటి లక్ష్మి గారి భూమి.**
దక్షిణ - **మురుగునీటి కాలువ.**
పడమర - **రావి కస్తూరిబాయి గారి భూమి.**
ఉత్తరము - **బొందలపాటి రాజమ్మ గారి భూమి.**

యీ హద్దుల మధ్య య. 0-73 సెంట్లు లేదా 0.295 హెక్టార్లు మాగాణి భూమి.
ఇ.సి. దాఖలా అన్యాక్రాంతములు ఏమియు లేవు.
మూడు అయిటములు కలపి డి.హెచ్.ఆర్. విలువ -రు. 20,00,000/-
అమీనా విలువ -8.42,00,000/-
ఎస్.ఆర్.ఓ. విలువ - రు. 41,49,500/-
వేలం వాయిదా తేదీ :22-06-2026
ఫర్దర్ హియరింగ్ :29-06-2026

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
ఎన్. శ్రీనివాస్,
డి. హెచ్.ఆర్. తరపు న్యాయవాది,
రేపల్లె
సెల్. నెం. 9347076161

సూర్యలంక బీచ్‌లో స్వచ్ఛత

బాపట్ల :(పెన్ పవర్) బాపట్ల ప్రపంచ మహాసముద్రాల దినోత్సవం సందర్భంగా విజయవాడ నోవోటెల్ ఫైవ్‌స్టార్ హోటల్ ఆధ్వర్యంలో శుక్రవారం సూర్యలంక బీచ్‌లో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. హోటల్ సిబ్బంది, ప్రతినిధులు బీచ్ పరిసరాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, బాటిళ్లు, కవర్లు తదితర చెత్తను తొలగించారు. సముద్ర కాలుష్య నివారణ, తీర ప్రాంతాల పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల సముద్ర జీవరాశులకు ముప్పు ఏర్పడుతోందని, సముద్రాల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పర్యాటక ప్రాంతాల్లో చెత్తను విచ్చలవిడిగా వేయకుండా పరిశుభ్రత పాటించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణకు దోహదపడే ఇటువంటి కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

చిలకలూరిపేట , పెన్ పవర్, జూన్ 5: చిలకలూరిపేట : స్థానిక రైతు బజార్ ప్రాంగణంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి మరణించి ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే అర్బన్ ఎస్ఐ సోమేశ్వరరావు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుడు తెల్ల చొక్కా, జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నాడని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఎస్ఐ సోమేశ్వరరావు , ఆ వ్యక్తి ఎవరనేది గుర్తించేందుకు వివరాలు సేకరిస్తున్నారు.

నాగాబత్తుల ట్రస్ట్ సేవలు అభినందనీయం

అంబాజీపేట : పెన్ పవర్, జూన్ 5: వేసవి ఉష్ణోగ్రతల నుంచి ప్రయాణికుల దాహానికి తీర్చి ఉపశమనం కలిగిస్తుందని చలివేంద్రం ఏర్పాటు చేసిన నాగాబత్తుల మెమోరియల్ ట్రస్ట్ ను పలువురు అభినందించారు. మాచవరం పంచాయతీ వద్ద నాగాబత్తుల మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వేసవి ఉష్ణోగ్రతల నేపథ్యంలో పంచాయతీ కార్యాలయానికి వివిధ పనులపై వచ్చేవారు, ప్రధాన రహదారులపై ప్రయాణించే వాహనదారులు,ప్రయాణికులు దాహార్తిని తీర్చేందుకు వేసవి నుంచి ఉపశమన కలిగించేందుకు మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె.వివి.సత్యనారాయణ, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నవచేతన కింద ఏ ఐ ఆధారిత బాలల అభివృద్ధి స్క్రీనింగ్‌పై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం...

విజయవాడ, పెన్ పవర్,జూన్, 05, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నవచేతన కార్యక్రమం అమలులో భాగంగా, విజయవాడ అర్బన్ ఐ సి డి స్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు గాంధీజీ మున్సిపల్ హైస్కూల్‌లో మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి విజయవాడ అర్బన్ ఐ సి డి స్ ప్రాజెక్ట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఫేక్ రుక్సానా బేగం మార్గదర్శకత్వం లభించగా, డి. జోష్నా, సీడీపీఓ, శివ దుర్గ భవాని, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్, డాక్టర్ నిరుపమ, మెడికల్ ఆఫీసర్, డాక్టర్ నెహ్మాజ్, మెడికల్ ఆఫీసర్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 0--2 సంవత్సరాల వయస్సు గల చిన్నారుల అభివృద్ధి స్థితిని కృత్రిమ మేధస్సు (ఏ ఐ) ఆధారిత డిజిటల్ సాధనాల ద్వారా అంచనా వేసే విధానంపై సమగ్ర శిక్షణ అందించారు. పిల్లలలో అభివృద్ధి ఆలస్యాలు, వికలాంగతలను ప్రారంభ దశలోనే గుర్తించి, తగిన సేవలు అందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని వివరించారు. శిక్షణలో భాగంగా పిల్లల అభివృద్ధికి సంబంధించిన ముఖ్యమైన ఐదు విభాగాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. శారీరక అభివృద్ధి జ్ఞాన సంబంధిత అభివృద్ధి భాషా అభివృద్ధి సామాజిక -- భావోద్వేగ అభివృద్ధి స్వయం సహాయక నైపుణ్యాలు అంగన్‌వాడీ కార్యకర్తలు పిల్లల ప్రవర్తన, మాటతీరు, కదలికలు, సామాజిక నైపుణ్యాలను పరిశీలించి, యాప్‌లో సమాచారాన్ని నమోదు చేయడం, తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం, అవసరమైన సందర్భాల్లో వైద్య నిపుణులు, డెక్ కేంద్రాలకు రిఫర్ చేయడం వంటి అంశాలపై శిక్షణ పొందారు. ఈ సందర్భంగా వైద్య అధికారులు మాట్లాడుతూ, పిల్లల అభివృద్ధి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా సరైన చికిత్స, థెరపీ, శిక్షణ అందించేందుకు అవకాశం లభిస్తుందని, తద్వారా పిల్లల విద్యా సామర్థ్యం, పాఠశాల సిద్ధత, ఆరోగ్య స్థితి మెరుగుపడుతుందని తెలిపారు. నవచేతన కార్యక్రమం ద్వారా ప్రతి చిన్నారి ఆరోగ్యం, పోషణ, నేర్చుకునే సామర్థ్యం, సామాజిక నైపుణ్యాల అభివృద్ధికి తోడ్పడటమే లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. శిక్షణ అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తల సందేహాలను నివృత్తి చేసి, కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. పిల్లల అభివృద్ధి సమస్యలను త్వరగా గుర్తిస్తే... వారి భవిష్యత్తును మరింత మెరుగుపరచవచ్చు" అని అధికారులు పేర్కొన్నారు.

చిలకలూరిపేట మోటార్ వర్కర్స్ దశాబ్దాల కల సాకారం

జూన్ 11న ఆటో నగర్ ఘన ప్రారంభోత్సవం

చిలకలూరిపేట, పెన్ పవర్, జూన్ 5: చిలకలూరిపేట : నియోజకవర్గంలోని మోటార్ వర్కర్స్ దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఆటో నగర్ కలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సాకారం చేసినట్లు నాయకులు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో ముందుకు తీసుకువెళ్లి ఆటో నగర్ ఏర్పాటుకు కృషి చేసినట్లు పేర్కొన్నారు. మోటార్ వర్కర్స్ సమస్యలు, వారి వృత్తిపరమైన ఇబ్బందులను గుర్తించి వారికి శాశ్వత స్థలం కల్పిస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ఆటో నగర్ నిర్మాణాన్ని పూర్తి చేయించిన ఘనత ప్రత్తిపాటి పుల్లారావుదేనని కొనియాడారు. అన్ని రకాల వృత్తుల వారు ఒకేచోట తమ వ్యాపారాలు, వసులు నిర్వహించుకునేలా ఆటో నగర్‌ను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. దీని ద్వారా వందలాది కుటుంబాలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు, మెరుగైన వసతులు, వ్యాపారాభివృద్ధికి అనుకూల వాతావరణం ఏర్పడిందన్నారు. మోటార్ వర్కర్స్ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ఆటో నగర్‌కు "ప్రత్తిపాటి పుల్లారావు ఆటో నగర్"గా నామకరణం చేసినట్లు వెల్లడించారు. ఆటో నగర్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జూన్ 11వ తేదీ ఉదయం 9 గంటలకు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భారత మాజీ రాష్ట్రపతి, మిసైల్ మ్యాన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహం, తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక నందమూరి తారక రామారావు విగ్రహాలను ఆవిష్కరించనున్నట్లు వెల్లడించారు. చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరీముల్లా, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మోటార్ వర్కర్స్ వెల్ఫేర్ యూనియన్ అధ్యక్షుడు నల్లమోతు సాంబశివరావు (బుజ్జి మేస్త్రి), ఉపాధ్యక్షుడు ఎస్.కె. బాబు మేస్త్రి, ప్రధాన కార్యదర్శి తిరులో ఏడుకొండలు, కార్యదర్శి అనంత శ్రీనివాసరావు, ఉప కార్యదర్శి ఖుద్దూస్, ట్రెజరర్ పఠాన్ నబీఖాన్, కార్యవర్గ సభ్యులు తదితరులు కార్యక్రమ ఏర్పాట్లలో పాల్గొన్నారు. ఆటో వర్కర్స్, మోటార్ మెకానిక్స్, కార్మికులు, వ్యాపారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఆటో నగర్ కలను సాకారం చేసిన ప్రత్తిపాటి పుల్లారావుకు మోటార్ వర్కర్స్ సంఘం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

ఈ నెల 7న పోలీస్ థీమ్ యోగా కార్యక్రమం...జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు..

విజయవాడ, పెన్ పవర్, జూన్, 05, స్వర్ణాంధ్ర-ఆరోగ్యాంధ్ర లక్ష్యాల సాధనకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ నెల 7 నుంచి అంతర్జాతీయ యోగా దినోత్సవమైన 21వ తేదీ వరకు పండగలా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తుందని.. జిల్లాలోనూ ఊరూవాడా యోగా కార్యక్రమాలు నిర్వహణకు ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ.. పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు, అడిషనల్ సీపీ కేజీవీ సరిత, సమన్వయ శాఖల అధికారులతో కలిసి యోగాంధ్ర-2026పై శుక్రవారం కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం, ప్రతి ఇంటికి యోగాను చేరవేయడం, ప్రజల్లో నిత్య యోగా సాధన అలవాటును పెంపొందించే లక్ష్యంతో యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 7న పోలీసు సిబ్బందితో బీఆర్‌టీఎస్ రోడ్డులో థీమాటిక్ యోగా, ఈ నెల 10న పవిత్ర సంగమం వద్ద, 13వ తేదీన బెర్మ్ పార్కు వద్ద కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. విజయవాడ బీఆర్‌టీఎస్ రోడ్డులో ప్రతిరోజూ ఉదయం 6 గంటలకు నిత్య యోగా కార్యక్రమం జరుగుతుందని.. రైతులు, మహిళలు, యువత, వైద్యులు, కార్మికులు, విద్యార్థులు, క్రీడాకారులు, వయోవృద్ధులు, ఉపాధ్యాయులు.. ఇలా వివిధ వర్గాలకు ఇందులో భాగస్వాములను చేయనున్నట్లు వివరించారు. గ్రామాల్లో, వార్డుల్లో, దేవాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, పార్కులు, మైదానాలు తదితర ప్రాంతాల్లోనూ యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జూన్ 21న జిల్లాస్థాయి కార్యక్రమం జరుగుతుందని.. జిల్లాలో 300 మంది మాస్టర్ ట్రైనర్లు, అయిదు వేల మందికిపైగా యోగా శిక్షకులు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. కృష్ణానది వెస్ట్‌బైపాస్ రోడ్డుపై రాష్ట్రస్థాయి కార్యక్రమం జరుగుతుందని.. ఇందులో గౌరవ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర ప్రముఖులు పాల్గొంటారన్నారు. ప్రజాప్రతినిధులు కూడా కార్యక్రమాల్లో భాగస్వాములవుతారని.. ఇదేవిధంగా ప్రతిఒక్కరూ భాగస్వాములై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.

గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు యోగా పోటీలు

ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు గ్రామ/వార్డు స్థాయిలో యోగా ఫర్ ఆల్ గ్రాస్‌రూట్స్ వెల్‌నెస్ ఇతివృత్తంతో పోటీలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఔత్సాహికులు స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. గ్రామస్థాయిలో విజేతలు మండల స్థాయికి, మండలస్థాయిలో విజేతలు జిల్లాస్థాయికి, అక్కడ విజేతలుగా నిలిచిన వారు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని వివరించారు. ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు యునిటీ త్రో యోగా-బ్రిడ్జింగ్ కమ్యూనిటీస్ థీమ్‌తో మండలస్థాయిలో, ఈ నెల 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు యోగా అండ్ యూత్ - బిల్డింగ్ ఎ హెల్దీ ఫ్యూచర్ థీమ్‌తో జిల్లాస్థాయిలో, ఈ నెల 18వ తేదీ నుంచి 20వ తేదీ వరకు యోగాంధ్ర-ఆంధ్రాస్ గ్లోబల్ యోగా షోకేజ్ థీమ్‌తో రాష్ట్రస్థాయిలో పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. వ్యక్తిగత కేటగిరీ (ఆసన, ప్రాణామాయ ప్రదర్శనలు), గ్రూపు కేటగిరీలో సింక్రనైజ్డ్ గ్రూప్ యోగా పోటీలు ఉంటాయని.. అదే విధంగా యోగా క్విజ్, యోగా స్లోగన్ పోటీలు కూడా నిర్వహించనున్నట్లు వివరించారు. జూనియర్ (10-18 ఏళ్లు), యంగ్ (19-35 ఏళ్లు), సీనియర్ గ్రూప్ (35 ఏళ్లు, ఆపైన) విభాగాల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళలు, పురుషులకు వేర్వేరుగా పోటీలు నిర్వహించనున్నట్లు వివరించారు. పోటీల్లో విజేతలను రాష్ట్రస్థాయి కార్యక్రమంలో సత్కరించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

నేర నియంత్రణకు యోగా ఓ మంచి మార్గం: సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు

మనిషికి శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యమూ ముఖ్యమని.. నేర నియంత్రణకు, నేర రహిత జిల్లాగా ఎన్‌టీఆర్ జిల్లాను తీర్చిదిద్దేందుకు యోగా కూడా ఓ మంచి మార్గమని పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు అన్నారు. డ్రగ్స్‌పై దండయాత్ర 2.0ను విజయవంతంగా నిర్వహిస్తున్నామని... ఇందులో గుర్తించిన గంజాయి పాజిటివ్స్‌కు కూడా 28 పోలీస్ స్టేషన్ల పరిధిలో యోగా కార్యక్రమాలు, శిబిరాలు నిర్వహించి మంచి మార్గంలో నడిచేలా, జనజీవన స్రవింతిలోకి తీసుకొచ్చేందుకు కార్యాచరణ రూపొందించామన్నారు. జిల్లాలో పోలీస్ థీమ్ యోగాకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని సీపీ రాజశేఖరబాబు పేర్కొన్నారు. జిల్లా ఆయుష్ అధికారి డా. వై.రత్న ప్రియదర్శిని మాట్లాడుతూ ఈ ఏడాది ఆరోగ్యవంతమైన వృద్ధాప్య జీవనానికి యోగా థీమ్‌తో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. జీవితంలో ఏ సంక్షోభం ఎదురైనా ఆత్మస్థైర్యంతో ఎదుర్కొనే సామర్థ్యం ఉండాలంటే శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు ఆధ్యాత్మిక ఆరోగ్యం ఉండాలని, అదే నిజమైన ఆరోగ్యమని పేర్కొన్నారు. ఆయుష్, వైద్య ఆరోగ్యం, రెవెన్యూ, పోలీస్, యువజన సంక్షేమం, క్రీడలు, విద్య, పంచాయతీరాజ్, మునిసిపల్ ఇలా వివిధ శాఖల సహకారంతో కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు రత్నప్రియదర్శిని తెలిపారు. సమావేశంలో జిల్లా ఆయుష్ అధికారి డా. వై. రత్నప్రియదర్శిని, డీఈవో ఎల్.చంద్రకళ, డీఎంహెచ్‌వో డా. జె.ఇందుమతీదేవి తదితరులు పాల్గొన్నారు...

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

పెన్ పవర్ కారంపూడి జూన్ 5:-- మొక్కలు నాటడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని టీడీపీ నేతలు, అధికారులు అన్నారు. కారంపూడి మండలంలోని కస్తూరిబాయ్ స్కూల్ నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ సిబ్బందితో కలసి నాయకులు మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో చెట్లు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. నాయకులు మాట్లాడుతూ ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగం వల్ల భూమి నీరు కలుషితం అవుతున్నందున, ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వినియోగం తగ్గించుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో బాగంగా ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి దాన్ని పరిరక్షించాలని కోరారు. ఈకార్యక్రమంలో పంగులూరి.అంజయ్య, ఎంపీపీ బొల్లినేడి శ్రీనివాసరావు, గోళ్ళ.సురేష్, మునుగోటి సత్యం, చప్పిడి రాము, వున్నం లక్ష్మీనారాయణ , గాడిపతి పూర్ణయ్య, బొమ్మిన శేషగిరి, కటికల బాలకృష్ణ, తండ మస్తాన్ జానీ, బాలు నాయక్, నాగవరపు రాముడు, తుపాకులు రత్తయ్య, ఎంపీడీవో గంట శ్రీనివాస్ రెడ్డి, ఏపీఓ కట్ట నాగేశ్వరావు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సవరణ

బాపట్ల :(పెన్ పవర్) ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై జిల్లాలో అధికారులు నిర్వహిస్తున్న పనులను నివేదికల ద్వారా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వీక్ష సమావేశం మందిరం నుండి ఓటర్ల జాబితా సవరణ పై సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బాపట్ల జిల్లాలోని 5 నియోజకవర్గాలలో చీరాల ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో చివరి స్థానంలో ఉన్నదని ఆయన అన్నారు. ప్రతి బిఎల్ఓ రోజుకు 15 మందిని మ్యాపింగ్ చేసేందుకు లక్ష్యాలు నిర్దేశించినప్పటికీ వాటిని పూర్తి చేయుటలో బిఎల్ఓ లు వెనుకబడి ఉన్నారని ఆయన అన్నారు. ఎనామలిస్ ఎస్ ఐ ఆర్ తోపాటు ఎన్యుమరేషన్ కూడా చేయాలన్నారు. రేపల్లెలో ఎనామలిస్ పెరుగుతున్నాయని, వాటికి గల కారణాలపై ఆయన ఆర్డిఓను ఆరా తీశారు. జిల్లాలో నిన్న ఉదయం నుండి ఇప్పటివరకు 10943 చేయగా, అందులో నిజాంపట్నం 1091 ఎక్కువగా చేశారని, కారంచేడు కేవలం 34 మాత్రమే చేశారని అందుగల కారణాలపై ఆయన సంబంధిత అధికారులను ఆరా తీశారు. కొన్ని మండలాలలో చాలామంది ఒక్కటి కూడా చేయలేదన్నారు. 2002లో ఓటు హక్కు లేకుండా ఇప్పుడు కొత్తగా ఓటు హక్కు కోసం వచ్చిన వారి దరఖాస్తుల వివరాలను అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బిఎల్ఓ లను మార్చకూడదని చెప్పినప్పటికీ బాపట్ల మున్సిపల్ కమిషనర్ బిఎల్ఓ లను మార్చుటకు కారణాలపై బాపట్ల మున్సిపల్ కమిషనర్ ను ఆయన ఆరా తీసి, వారిపై క్రమశిక్షణ ఆ చర్యలకు ఈ ఫైల్ పెట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలు పాటించకుండా ఉండే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ఒక్క రోజులో 318 మందిని మ్యాపింగ్ చేసిన పోలింగ్ స్టేషన్ నెంబర్ 174 వేటపాలెం బిఎల్ఓ పద్మ సత్తెనపల్లి వారిని ఇంతమందిని ఒక రోజులో మ్యాపింగ్ చేయుట ఏ విధంగా సాధ్యమైందో వివరణ కోరుతూ షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అన్ని మండల తహసిల్దార్లు వారి పరిధిలోని అటవీ భూమి, మడ అడవులు, జంగిల్ భూమి వివరాలను అందజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో చీరాల ఇన్చార్జ్ రెవెన్యూ డివిజన్ అధికారి లవన్న, మండల తహసిల్దార్ గోపికృష్ణ, వీక్షణ సమావేశం ద్వారా రేపల్లె ఆర్డిఓ శ్రీదేవి, అన్ని మండల తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు,వీఆర్వోలు, ఏ ఈ ఆర్ వో లు, సూపర్వైజర్లు, బి ఎల్ వో లు మరియు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు జిల్లాలో గంజాయి నిర్మూలనకు విన్నూత్న చర్యలు..ఎస్పీ వకుల్ జిందాల్..

గుంటూరు, పెన్ పవర్, జూన్, 05, నగరంలో గంజాయి అలవాటుపడిన వ్యక్తులు, రౌడీ షీటర్లకు యూరిన్ టెస్ట్ ఎన్ డి పి ఎస్ పరీక్షలు నిర్వహించిన ఎస్పీ వకుల్ జిందాల్. గంజాయి త్రాగుడుకు అలవాటు పడినవారు రౌడీ షీటర్లు సంకల్పం పేరుతో ఎస్పీ వకుల్ జిందాల్ కౌన్సిలింగ్. సమాజంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని ఘాటుగా హెచ్చరించారు... అసాంఘిక కార్యక్రమాలలో ఎవరైనా మరలా మరలా పాల్గొన్న చూస్తూ ఊరుకోమని కఠిన తరంగా పోలీసులు పనిచేస్తారని గుర్తు చేశారు... ఇప్పటికే 400మంది పై కేసులు నమోదు చేసాం, 10మంది పై పీడీ యాక్ట్ నమోదు చేసాం... వెస్ట్ సబ్ డివిజన్ పరిధిలోని నగరం పాలెం, పట్టాభిపురం, అరండల్ పేట పోలీస్ స్టేషన్ల లో రౌడీ షీటర్లు, గంజాయి అమ్మకాలు చేసేవారు, త్రాగేవారిని దగ్గర ఉండి మరీ ఎన్ డి పి ఎస్ పరీక్షలు నిర్వహించిన ఎస్పీ వకుల్ జిందాల్... వెస్ట్ డివిజన్ పరిధిలో పట్టాభిపురం గంజాయి కేసుల బ్యాచ్..11మంది రౌడీ షీటర్లు...13మంది టోటల్ 24మంది అరండల్ పేట పోలీస్ స్టేషన్లో గంజాయికేసుల బ్యాచ్...4గురు రౌడీ షీటర్లు...22మంది మొత్తం 26మంది నగరం పాలెం స్టేషన్లో గంజాయి కేసుల బ్యాచ్...8మంది ,రౌడీ షీటర్లు 12మంది 35గంజాయి కేసుల బ్యాచ్, 55మంది రౌడీ షీటర్లు వెస్ట్ డివిజన్ పరిధిలోని మొత్తం 90మందికి పరీక్షలు నిర్వహించారు నేడు జరిపిన ఎన్ డి పి ఎస్ పరీక్షల అనంతరం 7గురు గంజాయి సేవించినట్లు గుర్తించిన వెస్ట్ డివిజన్ పోలీసులు..

నిర్దేశిత ప్రభుత్వ నిబంధనలను, ప్రమాణాలను పూర్తిగా పాటించిలి..కమిషనర్ కె.మయూర్ అశోక్..

గుంటూరు, పెన్ పవర్, జూన్, 05, శుక్రవారం కమిషనర్ నగరంలోని బ్రాడీపేట, ఎల్ఐసి కాలనీ, పలకలూరు రోడ్, జేకేసీ కాలేజీ రోడ్, గోరంట్ల, రామిరెడ్డి నగర్, సంతోష్ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి ఆక్యుపెన్సి సర్టిఫికెట్ కి దరఖాస్తు చేసుకున్నభవనాలను, అభివృద్ధి పనులను పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్స్ కోసం దరఖాస్తు చేసుకున్న భవనాల్లో అనుమతించిన ప్లాన్‌కు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టారా లేదా అనే విషయాన్ని నిశితంగా పరిశీలించారు. పార్కింగ్ స్థలం, సెట్‌బ్యాక్స్, అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లు, వర్షపు నీటి సంరక్షణ గుంతలు తదితర అంశాలు నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా అని తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి నిర్మించిన భవనాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు మంజూరు చేయరాదని, అన్ని ప్రమాణాలు పాటించిన భవనాలకు మాత్రమే ఆక్యుపెన్సీ సర్టిఫికేట్లు జారీ చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే ప్లానింగ్ కార్యదర్శులు తప్పనిసరిగా తమ సచివాలయం పరిధిలో అనధికార లేదా నిర్దేశిత ప్లాన్ కి భిన్నంగా నిర్మాణాలు జరగకుండా ప్రాథమిక స్థాయిలోనే అడ్డుకోవాలని, లేకుంటే వారితో పాటు పర్యవేక్షణ అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం నగరంలోని వివిధ డివిజన్లలో జరుగుతున్న సిసి రోడ్లు, డ్రైన్లు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులను పరిశీలించి, నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, పనులు పూర్తైన వెంటనే నిర్మాణ వ్యర్థాలను తొలగించాలని ఆదేశించారు. అభివృద్ధి పనులన్నింటినీ నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, డ్రెయిన్లలో పూడికతీత పనులను నిరంతరం పర్యవేక్షించాలని ప్రజారోగ్య విభాగ అధికారులను ఆదేశించారు. పర్యటనలో సిటీ ప్లానర్ రాంబాబు, డిసిపి సూరజ్ కుమార్, ఏసిపీ రెహ్మాన్, డిఈఈ రమేష్ బాబు, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

పది మొక్కలు నాటుదాం పచ్చదనాన్ని కాపాడుదాం

..జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ...

గుంటూరు, పెన్ పవర్, జూన్, 05, ప్రతి ఒక్కరూ పది మొక్కలు నాటుదాం.. పచ్చదనాన్ని కాపాడుదాం అని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పేరేచర్ల వద్ద నగర వనంలో శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీడ్ బాల్ లను తయారు చేశారు. మొక్కలను నాటారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ 10 మొక్కలు నాటి దాన్ని కాపాడుకోవడంతో పచ్చదనం పెరుగుతుందని అన్నారు. పర్యావరణ హిత మార్గాలను అనుసరించాల్సిన అవసరం ఉందని అన్నారు. పచ్చదనాన్ని పెంపొందించుకోవడం వలన కాలుష్య కోరల నుంచి బయటపడవచ్చు అని,హొహొఎండ వేడిమి నుండి తప్పించుకోవచ్చని అన్నారు. పర్యావరణం పరిరక్షణను ప్రతి ఒక్కరూహొహొబాధ్యతతో స్వీకరించాలని కోరారు. కాలుష్యం నుండి బయట పడుటకు, భావి తరాలకు మంచి వాతావరణం అందించుటకు పచ్చదనం అవసరమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాలిథిన్ వాడకం నియంత్రిద్దామని పిలుపునిచ్చారు. జంక్ ఫుడ్ జోలికి వెళ్లవద్దని, ఆరోగ్య సంరక్షణ అవసరమని సూచించారు. పర్యావరణ హిత మార్గాలను అనుసరిద్ధామని కోరారు. గుంటూరు జిల్లాను పచ్చదనం జిల్లాగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం. పద్మావతి, సి.ఎస్.ఆర్ ఆర్గానిక్స్ నిర్వాహకులు మొక్కల సీతారామయ్య, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కావలి రూరల్ పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

కావలి పెన్ పవర్ (స్టాఫ్ రిపోర్టర్) జూన్: 5 జిల్లా ఎస్పీ డా. అజిత వెజెండ్ల, ఐపీఎస్ ఆదేశాల మేరకు కావలి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముసునూరు గ్రామం, వినాయకనగర్ ప్రాంతంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. కావలి రూరల్ సీఐ ఆధ్వర్యంలో ఎస్సైలు మరియు 22 మంది పోలీసు సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందం సుమారు 150 ఇళ్లు, వ్యక్తులు, వాహనాలను తనిఖీ చేసింది. తనిఖీలలో ఎటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు గుర్తించబడకపోగా, పత్రాలు లేని 36 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలను స్వాధీనం చేసుకుని విచారణ చేపట్టారు. ఇద్దరు అనుమానిత షీటర్ల కదలికలపై కూడా వివరాలు సేకరించారు. అనంతరం నిర్వహించిన అవగాహన సమావేశంలో సైబర్ మోసాల నివారణ, మహిళలు మరియు చిన్నారుల భద్రత, ఆస్తి నేరాల నియంత్రణ, రోడ్డు భద్రతా నియమాలు, డయల్-112, ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్-1972, సైబర్ హెల్ప్ లైన్ 1930, పోలీస్ కంట్రోల్ రూమ్ 9392903413 వంటి అత్యవసర సేవలు, శక్తి యాప్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా సాధ్యమవుతుందని, జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఇటువంటి కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిరంతరం కొనసాగుతాయని జిల్లా ఎస్పీ తెలిపారు.

మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి: తోటకూర వెంకటనారాయణ పిలుపు

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనలో ప్రత్తిపాటి పుల్లారావు కృషి అభినందనీయం

చిలకలూరిపేట, పెన్ పవర్, జూన్ 5: చిలకలూరిపేట : ఈ నెల 16వ తేదీన ప్రత్తిపాటి ఫౌండేషన్, ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రత్తిపాటి గార్డెన్స్‌లో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జావేరా బి.ఎడ్ కళాశాల ప్రెసిడెంట్ తోటకూర వెంకటనారాయణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల నిరుద్యోగ యువతి, యువకులు పెద్ద సంఖ్యలో ఈ జాబ్ మేళాలో పాల్గొనాలని సూచించారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ తదితర విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు అర్హులని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో ఈ మెగా జాబ్ మేళా నిర్వహించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. యువత భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ జాబ్ మేళాలో జోయాలుక్కాస్, డీమార్ట్, రిలయన్స్ జియో, టాటా క్యాపిటల్, కియా, ఐసుజు, ఎస్‌బీఐ కార్డ్, ఫ్లిప్‌కార్ట్, జెప్టో, క్వెస్, మహీంద్రా సీఐఈ, ఎంఆర్ఎఫ్ తదితర 40కు పైగా ప్రముఖ సంస్థలు పాల్గొంటున్నాయని తెలిపారు. వివిధ విభాగాల్లో 2,000కు పైగా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు అదే రోజు ఆఫర్ లెటర్లు అందజేయనున్నట్లు చెప్పారు. మెగా జాబ్ మేళా ద్వారా నెలకు రూ.15 వేల నుంచి రూ.50 వేల వరకు వేతనం అందించే ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉందని వెంకటనారాయణ తెలిపారు. "అదృష్టం తలుపు తట్టినప్పుడు తలుపు తీయగలగాలి. జీవితంలో స్థిరపడే అవకాశాన్ని కోల్పోకుండా ప్రతి యువకుడు, యువతి ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొనాలి" అని ఆయన పిలుపునిచ్చారు. చిలకలూరిపేట నియోజకవర్గ నిరుద్యోగ యువత కోసం ఇంత పెద్ద ఎత్తున మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్న ప్రత్తిపాటి పుల్లారావుకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, యువత ఉపాధి కోసం ఆయన చేస్తున్న కృషి ఆదర్శనీయమని కొనియాడారు. మెగా జాబ్ మేళాకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 7779858789, 7842747682, 9848793357, 7702921219 నంబర్లను సంప్రదించాలని తోటకూర వెంకటనారాయణ సూచించారు.

ఎల్ఐసీ దేశంలోనే నంబర్‌వన్ ఆర్థిక సంస్థ

ప్రతి పౌరుడికి బీమా రక్షణ కల్పించడమే లక్ష్యం

రాజమండ్రి డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్ సత్యనారాయణ సాహు

గంగవరం /మారేడుమిల్లి, పెన్ పవర్, జూన్ 5 : భారతదేశంలో రూ.56 లక్షల కోట్లకు పైగా ఆస్తులు కలిగిన జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) దేశంలోనే నంబర్‌వన్ ఆర్థిక సంస్థగా నిలిచిందని రాజమండ్రి ఎల్ఐసీ డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్ సత్యనారాయణ సాహు పేర్కొన్నారు.రాజమండ్రి ఎల్ఐసీ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "హాయ్ హాయిగా... చల్ల చల్లగా మారేడుమిల్లి" కన్వెన్షన్ విజేతల సమావేశం శుక్రవారం మారేడుమిల్లిలో ఘనంగా జరిగింది. గోకవరం సీనియర్ బ్రాంచ్ మేనేజర్ డీఎస్‌వీ సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సీనియర్ డివిజనల్ మేనేజర్ సత్యనారాయణ సాహు, మార్కెటింగ్ మేనేజర్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సత్యనారాయణ సాహు మాట్లాడుతూ దేశంలోని అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ఎల్ఐసీ ఆర్థిక చేయూత అందిస్తోందన్నారు. రాజమండ్రి డివిజన్ దేశవ్యాప్తంగా విశిష్ట గుర్తింపు సాధించిందని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో డివిజన్ పరిధిలోని 20 బ్రాంచీలు, 11 శాటిలైట్ బ్రాంచీల ద్వారా రూ.195 కోట్ల సింగిల్ ప్రీమియం వ్యాపారం సాధించినట్లు వెల్లడించారు.ప్రతి ఇంటికి ఎల్ఐసీ సేవలను చేరవేసి, ప్రతి పౌరుడికి బీమా రక్షణ కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ క్రమంలో పాలసీల సేకరణలో ప్రతిభ కనబరుస్తున్న ఏజెంట్లను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. మారుమూల గిరిజన ప్రాంతమైన మారేడుమిల్లిలో కన్వెన్షన్‌ను విజయవంతంగా నిర్వహించిన గోకవరం బ్రాంచ్ బృందాన్ని ఆయన అభినందించారు. మార్కెటింగ్ మేనేజర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వ్యాపారాభివృద్ధికి ఏజెంట్లు మరింత కృషి చేయాలని సూచించారు. ఉభయ గోదావరి జిల్లాల పరిధిలోని 31 బ్రాంచీలకు చెందిన సుమారు 1,200 మంది ఏజెంట్లు పాల్గొనడం విశేషమన్నారు.కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 150 మంది ఏజెంట్లు, నిర్వహణ కమిటీ సభ్యులను సీనియర్ డివిజనల్ మేనేజర్ ఘనంగా సన్మానించారు. గిరిజన సంప్రదాయ నృత్యాలతో అతిథులకు స్వాగతం పలికారు. ఆదిత్య ఈవెంట్స్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంగీత విభావరి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో సేల్స్ మేనేజర్ శర్మ, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ విజయ కోటేశ్వరరావు, ఉద్యోగుల సంఘ నాయకులు, ఏజెంట్ల సంఘ ప్రతినిధులు, బ్రాంచ్ మేనేజర్లు, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్

బాపట్ల:(పెన్ పవర్) బాపట్ల జిల్లా కలెక్టరేట్ సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్(సిఫార్డ్) మరియు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్. వినోద్ కుమార్ గారిచే పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా సంస్థ రూపొందించిన గోడ పత్రికలను, గుడ్డ సంచులను ఆవిష్కరింప చేయుట జరిగినది. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ గుడ్డ సంచులను సంస్థ తరపున ఏర్పాటు చేసి,ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే విధంగా ప్రజల్లో అవగాహన కలిగించాలని,సంస్థ తరపున మరింతగా గుడ్డ సంచులను పంపిణీ చేయాలని ప్రతినిధులను కోరినారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ కె. రవి ప్రదీప్, కమ్యూనిటీ ఆర్గనైజర్ డాక్టర్ ఐ. శ్రీనివాసరావు, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి గురజాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 5: మురికిపూడి : అనారోగ్య సమస్యలు తాళలేక ఓ వ్యక్తి ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పుంటించుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన మురికిపూడి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం గ్రామంలోని మిట్టమీద నివాసం ఉంటున్న షేక్ జానీ భాషా (43) చికెన్ షాప్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. నాలుగు నెలల క్రితం ఆయనకు బీపీ పెరిగి కుడి వైపు స్వల్పంగా పక్షవాతం రావడంతో తీవ్ర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో బాత్రూమ్‌లోకి వెళ్లి ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పుఅంటించుకున్నాడు. గమనించిన చిన్న కూతురు జమీర స్థానికుల సహాయంతో 108 అంబులెన్స్‌లో చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మధ్యాహ్నం 2:50 గంటలకు జానీ భాషా మృతి చెందాడు. 15 ఏళ్ల మృతుడి చిన్న కూతురు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిలకలూరిపేట రూరల్ ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక మార్చురీకి తరలించారు.

యమునా పుష్కరాలకు కాకినాడ నుండి ప్రత్యేక బస్సులు

కాకినాడ : పెన్ పవర్, జూన్, 05, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కాకినాడ డిపో నుండి యమునా పుష్కరాలకు ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతోందని డిపో మేనేజర్ ఎంయువి మనోహర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 10వ తేదీన ఉదయం 11గంటలకు కాకినాడ డిపో నుండి స్టార్ లైనర్, సూపర్ లగ్జరి బస్సులు బయలుదేరతాయని అన్నారు. 11రోజుల పాటు జరిగే ఈ యాత్రలో సింహాచలం, భువనేశ్వర్, కోణార్క్, పూరి, అయోధ్య, కాశీ, ప్రయాగరాజ్, గయ, బుద్ధగయ, జాజ్ పూర్, ఆగ్రా, బృందావనం, మధుర (యమునా పుష్కర స్నానం) తదితర పుణ్యక్షేత్రాల పర్యటన ఉంటుందన్నారు. స్టార్ లైనర్ (నాన్ ఏసీ బెర్త్) టిక్కెట్ ధర రూ.17 వేలు, సూపర్ లగ్జరి (2ం2సీటింగ్,పుష్ బ్యాక్, టీవీ సౌకర్యం) రూ.13,300 లు గా నిర్ణయించామన్నారు. ప్రయాణంలో ఉదయం, రాత్రి అల్పాహారం, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇతర ఖర్చులు, దేవాలయాలలో పూజలు, దర్శనం టిక్కెట్లు ప్రయాణికులే భరించాలని మనోహర్ అన్నారు. ఇతర సమాచారం కోసం ఫోన్ నెంబర్లు 7382910869, 9912421137, 7382910769 అసిస్టెంట్ మేనేజర్ ను 9492833885ను సంప్రదించాలని సూచించారు.

జోన్లు విధానాన్ని రద్దు చేయాలి : విజయవాడ హాకర్స్, తోపుడు బండ్లు యూనియన్ (సిఐటియు)

విజయవాడ : పెన్ పవర్, జూన్, 05, హాకర్లు ఉపాధిని దెబ్బతీసే జోన్లు విధానాన్ని వెంటనే రద్దు చేయాలని విజయవాడ హాకర్స్, తోపుడు బండ్లు యూనియన్ – (సిఐటియు) డిమాండ్ చేసింది. శుక్రవారం నగర సమావేశంలో హాకర్స్ యూనియన్ అధ్యక్షులు దొనేపూడి.కాశీనాధ్ మాట్లాడుతూ .... మున్సిపల్ కార్యాలయంలో గుర్తింపు కార్డుల కోసం నమోదు చేసిన తర్వాత అధికారులు ఇచ్చిన రసీదులను ఈ రోజు యూనియన్ కార్యాలయంలో పంపిణీ చేయడం జరిగిందన్నారు. జోన్లు విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 29 న జరిగే ఛలో మున్సిపల్ కార్యాలయం దగ్గర ఆందోళన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు సెంట్రల్ సిటి ప్రధాన కార్యదర్శి కె.దుర్గారావు, తూర్పు నగర ప్రధాన కార్యదర్శి ఎన్.నాగేశ్వరావు, నగర కార్యదర్శి ఎం.సోమేశ్వరరావు, హాకర్స్ యూనియన్ నగర అధ్యక్షులు భూలోకం, ప్రధాన కార్యదర్శి సి.హెచ్.మురళి, ఆర్గనైజింగ్ కార్యదర్శి బి.లక్ష్మణ్, కోశాధికారి ఉదయకుమార్, నగర ఉపాధ్యక్షులు, కార్యదర్శిలు మస్తాన్, పెద్దబాజీ, ప్రవంతి, బి.లక్ష్మి, పి. శ్రీను, రామారావు, బుజంగారావు, చంద్రశేఖర్, ఈశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రఘురామ వర్సెస్ సునీల్

అట్రాసిటీ అస్త్రం - దళిత సెంటిమెంట్ రాజకీయం

భీమవరం, జూన్ 5, పెన్ పవర్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో సీఐడీ చీఫ్‌గా వ్యవహరించి, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో సస్పెన్షన్‌లో ఉన్న సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్.. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజును లక్ష్యంగా చేసుకుని చేస్తున్న వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఐపీఎస్ అధికారి అన్న హోదాను పక్కనబెట్టి సునీల్ కుమార్ విసురుతున్న రాజకీయ సవాళ్లు, దానికి రఘురామ ఇస్తున్న కౌంటర్లతో ఇరుపక్షాల మధ్య డైలాగ్ వార్ పీక్స్‌కు చేరింది. గత ప్రభుత్వ హయాంలో రఘురామకృష్ణరాజు అరెస్ట్, ఆ తర్వాత జరిగిన కస్టోడియల్ టార్చర్ కేసులో నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న పీవీ సునీల్ కుమార్.. ఇటీవల కాలంలో పూర్తిగా ఒక పొలిటికల్ లీడర్ అవతారమెత్తారు. రఘురామ గనుక తన డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేసి వస్తే.. ఆయనపై తాను పోటీ చేసి వేయి ఓట్ల మెజారిటీతో ఓడిస్తానని సునీల్ కుమార్ విసిరిన సవాల్ తీవ్ర దుమారం రేపింది. అయితే రఘురామ ఇప్పుడు రాజీనామా చేయరని, ఒకవేళ చేసినా సునీల్ కుమార్‌నేరుగా వచ్చి పోటీ చేయరని అందరికీ తెలిసిన సత్యమే. కానీ, రఘురామకృష్ణరాజు అనే ఒక పెద్ద లీడర్‌ను బూచి గా చూపిస్తూ.. ఆ వివాదం ద్వారా తన పొలిటికల్ ఇమేజ్‌ను పెంచుకోవడమే సునీల్ కుమార్ అసలు వ్యూహమని భావిస్తున్నారు.ఈ వివాదంలో అత్యంత విచిత్రమైన, చట్టపరమైన తిరకాసు ఏమిటంటే.. పీవీ సునీల్ కుమార్ ఇంకా అధికారికంగా పోలీస్ సర్వీస్‌లోనే ఉన్నారు. సస్పెన్షన్‌లో ఉన్నప్పటికీ అఖిల భారత సర్వీస్ నిబంధనల ప్రకారం ఒక ఐపీఎస్ అధికారి ఇలా ప్రత్యక్ష రాజకీయ సవాళ్లు విసరడం, ప్రెస్ మీట్లు పెట్టడం నిబంధనలకు విరుద్ధం. అయితే, తాను సర్వీస్‌లో ఉన్నాననే విషయాన్ని కూడా పక్కనబెట్టి, నేరుగా అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ హోదాలో ఉన్న రఘురామతో రాజకీయ సవాళ్లు చేస్తున్నారు. భీమవరం వేదికగా జరిగిన దళిత సామాజికవర్గాల సమావేశంలో ఆయన మాట్లాడిన తీరు చూస్తే.. త్వరలోనే రిటైర్ అయిన తర్వాత నేరుగా వైఎస్ఆర్‌సీపీలో చేరి రఘురామపై పోరాడతాననే బలమైన సంకేతాలను ఇస్తున్నారు.ఈ రాజకీయ వివాదానికి పీవీ సునీల్ కుమార్ దళిత సెంటిమెంట్‌ను, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల అంశాన్ని జోడించడం ద్వారా మైలేజ్ సాధించాలని చూస్తున్నారు. దళితుల రక్షణ కోసమే తాను నిలబడ్డానని, తాను సీఐడీ చీఫ్‌గా ఉన్నప్పుడు దాదాపు 4,000 ఎస్సీ, ఎస్టీకేసుల్లో ఛార్జ్‌షీట్లు వేయించానని సునీల్ కుమార్ ప్రకటించుకున్నారు. రఘురామతో ఉన్న పాత గొడవను కేవలం వ్యక్తిగత కక్షగా కాకుండా.. దానిని దళిత వర్గాల ఆత్మగౌరవ పోరాటంగా మార్చడం ద్వారా వైఎస్ఆర్‌సీపీలో ఒక కీలకమైన దళిత ఫేస్ గా ప్రొజెక్ట్ అవ్వాలనేది ఆయన స్కెచ్. సునీల్ కుమార్ వ్యాఖ్యలపై డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అంతే ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. భీమవరంలో జరిగింది మత సభ లేదా సామాజిక సభ కాదని, అది పక్కా వైసీపీ పార్టీ సభ అని రఘురామ ఎద్దేవా చేశారు. అసలు ఒక ఐపీఎస్ అధికారి 4,000 ఎస్సీ, ఎస్టీ కేసుల్లో ఛార్జ్‌షీట్లు ఎలా వేయిస్తారని, అది కోర్టులు ,దర్యాప్తు అధికారుల పరిధిలోని అంశమని గుర్తుచేశారు. హింసను ప్రేరేపించేలా మాట్లాడుతున్న, సర్వీస్ నిబంధనలు ఉల్లంఘిస్తున్న సునీల్ కుమార్‌పై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రఘురామకృష్ణరాజు ఇటీవల రామాలయంతో పాటు చర్చి విషయంలోనూ వివాదాస్పదం అయ్యారు. ఆయనకు కౌంటర్ ఇచ్చే గట్టి నాయకుడి కోసం జగన్ చూస్తున్నారు. సరిగ్గా ఈతరుణంలో కూటమిలో అత్యంత కీలకమైన రఘురామకృష్ణరా జును టార్గెట్ చేయడం ద్వారా జగన్ దృష్టిలో పడాలనేది సునీల్ కుమార్ ప్లాన్. కూటమి ప్రభుత్వంపై ఎంత గట్టిగా పోరాడితే.. వైసీపీలో అంతటి ప్రాధాన్యత దక్కుతుందనే ఆలోచనతోనే, రఘురామతో ఉన్న వివాదాన్ని తన భవిష్యత్తు పొలిటికల్ కెరీర్‌కు పెట్టుబడిగా మార్చుకోవడానికి సునీల్ కుమార్ సిద్ధమయ్యారన్న అభిప్రాయం వినిపిస్తోంది.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

వైసీపీలో సీట్ల లొల్లి...

విజయవాడ, జూన్ 5, పెన్ పవర్: వైసీపీలో టిక్కెట్ల రగడ ఇప్పటి నుంచే మొదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎన్నికలు పూర్తయి రెండేళ్లు పూర్తి కావస్తుండటం, స్థానిక సంస్థల ఎన్నికలు వస్తుండటంతో జగన్ తో ముందుగానే టిక్కెట్ ఖరారు చేయించుకోవాలని నేతలు భావిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఖర్చు చేయాలంటే తమకు వచ్చే ఎన్నికలలో టిక్కెట్ హామీ ఇవ్వాల్సిందనని కొందరు పట్టుబడుతున్నారు. ఈ విషయాన్ని నేరుగా జగన్ తో చెప్పలేకపోయినా.. సజ్జల వంటి వారితో చెప్పి తమ మనసులో మాటను చెప్పుకుంటున్నారు. అలాగయితేనే తాము స్థానిక సంస్థల ఎన్నికల్లో ఖర్చు చేస్తామన్న షరతును కూడా కొందరు పెడుతున్నట్లు సమాచారంస్థానిక సంస్థల ఎన్నికలను వైసీపీ అధినేత వైఎస్ జగన్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఈ ఎన్నికల్లో గెలిచి నిలవాలన్న ప్రయత్నంలో ఉన్నారు. తమకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్ననలభై శాతం ఓటు బ్యాంకును అలాగే పదిలపర్చుకోవాలంటే లోకల్ బాడీ ఎన్నికల్లో పోటీ చేసి తీరాలని, అందుకు సరైన అభ్యర్థులను ఎంపిక చేయాలని కూడా జగన్ సూచించినట్లు తెలిసింది. అయితే రిజర్వ్‌డ్ పంచాయతీలు, వార్డులు, డివిజన్లతో పాటు ఆర్థికంగా బలహీనంగా ఉన్న వారికి అండగా నిలవాలని కూడా నియోజకవర్గ ఇన్ ఛార్జులకు జగన్ దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది. దీంతో తాము ఖర్చుచేయాలంటే తమకు టిక్కెట్ హామీ ఇవ్వాలని జగన్ కు షరతు విధిస్తున్నారని తెలిసింది.వైసీపీలో చివరి వరకూ టిక్కెట్ ఖరారు అవ్వడం కష్టమే. అనూహ్యంగా కొత్త అభ్యర్థులు తెరపైకి తీసుకు వచ్చేఅలవాటు జగన్ కు ఎప్పటి నుంచో ఉంది. అదే భయం. 2014 ఎన్నికల నుంచి జగన్ అభ్యర్థుల ఎంపికలో అనేక విధానాలను పాటిస్తుండటం, కోరుకున్న వారికి సీటు దక్కకపోవడంతో ఈసారి తమకుటిక్కెట్ దక్కుతుందో లేదో? అన్న సందేహం నియోజకవర్గ ఇన్ ఛార్జుల్లో ఉంది. నియోజకవర్గ ఇన్ ఛార్జులయినంత మాత్రాన టిక్కెట్ ఇస్తారన్న గ్యారంటీ లేదు. అందువల్లనే ఇప్పుడే టిక్కెట్ హామీ ఇవ్వాలని,లేదంటే మరొకరికి పార్టీ ఇన్ ఛార్జి పదవి ఇచ్చినా తమకు అభ్యంతరం లేదని కొందరు తెగేసి చెప్పినట్లు సమాచారం. మొత్తం మీద జగన్ మీద ఇప్పటి నుంచే నేతలు ప్రెజర్ తెస్తుండటంతో ఒకింతచర్చనీయాంశంగా మారింది. మూడేళ్లకు ముందే ఈ షరతులేంటి అని కొందరు పార్టీ అగ్రనేతలు విస్తుపోతున్నారట.అమరావతిపై వ్యూహాత్మక అడుగులుఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి వ్యవహారంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. అమరావతి ప్రాంతంలో పార్టీ తరఫున కార్యాచరణను పటిష్టం చేసేందుకు, అదేసమయంలో న్యాయపరమైన అంశాలను ఎదుర్కొనేందుకు వీలుగా రెండు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసింది. అమరావతి పరిధిలో రైతుల సమస్యలు, ప్రాంతీయ పరిణామాలను పర్యవేక్షించేందుకు 8మంది సభ్యులతో కూడిన 'రైతు పరిరక్షణ కమిటీ'ని వైస్సార్సీపీ నియమించింది. ఈ కమిటీలో కమిటీలో వైస్సార్సీపీ సీనియర్ నేతలు పేర్ని నాని, అంబటి రాంబాబు, దేవినేని అవినాశ్, నందిగం సురేశ్,అప్పిరెడ్డి, అరుణ్ కుమార్, వజ్రబాబు సభ్యులుగా ఉన్నారుఇక అమరావతి రాజధాని వ్యవహారాలకు సంబంధించిన వివాదాలపై కోర్టులలో పార్టీ తరఫున వాదనలు బలంగా వినిపించేందుకు, చట్టపరమైనచర్యల కోసం లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఓ ప్రత్యేక 'న్యాయపోరాట కమిటీ'ని కూడా నియామకం చేసింది. ఇందులో సభ్యులుగా పొన్నవోలు సుధాకర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, కిషోర్ ఉంటారు. రాజధాని ప్రాంతంలో క్షేత్రస్థాయిలో రైతుల పక్షాన నిలబడటంతో పాటు, ఇటు న్యాయస్థానాల్లో కూడా గట్టిగా పోరాడేందుకు వీలుగా వైసీపీ ఈ వ్యూహాత్మక కమిటీలను ఏర్పాటు చేసినట్లుగా పొలిటికల్‌సర్కిల్స్‌లో చర్చ జరుగుతోంది.చివరగా.. ఐదుగురు సభ్యులతో డీఎస్సీ పోరాట కమిటీని నియమించారు. ఇందులో సభ్యులుగా అప్పిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కల్పలత, చైతన్య, రవిచంద్ర ఉంటారని వైసీపీ రాష్ట్ర అధినాయకత్వ నుంచి అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి.

2029 లక్ష్యంగా స్థానిక నేతలు

గుంటూరు, జూన్ 5, పెన్ పవర్: రానున్న ఎన్నికల్లో తిరిగి కూటమి అధికారంలోకి తెచ్చేందుకు చంద్రబాబు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అందుకోసం అభ్యర్థుల ఎంపికలో రాజీ పడకూడదని నిర్ణయించుకున్నారు. 2029 ఎన్నికల్లో గెలిచి తీరాలంటే అంతకంటే ముందుగా వచ్చిన స్థానిక సంస్థల ఎన్నికల్లో దాదాపు వైసీపీని లేకుండా చేయాలని, తద్వారా మానసికంగా దెబ్బతీయాలని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకోసమే చంద్రబాబు నెలలో పదిహేను రోజుల పాటు వివిధ కార్యక్రమాల పేరుతో జిల్లాల పర్యటనలు చేస్తున్నారు. ఏదో ఒక కార్యక్రమాన్ని పెట్టుకుని ఆ జిల్లాలకు వెళ్లి కార్యకర్తలతో సమావేశమవుతున్నారు. క్యాడర్ లో ఉత్తేజం తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నారు.క్యాడర్ మరింత బలంగా పనిచేసేందుకు కార్యకర్తల సమావేశంలోనే ఎమ్మెల్యేల పనితీరును ప్రశ్నించడం కూడా చంద్రబాబు గెలుపు వ్యూహంలో భాగమేనని అంటున్నారు. స్థానిక ఎమ్మెల్యేపై క్యాడర్ అసంతృప్తిగా ఉందని గుర్తించిన చంద్రబాబు ఈ మార్గాన్ని ఎంచుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవాలంటే ఎమ్మెల్యేలకంటే క్యాడర్ ముఖ్యం. ఆ విషయాన్ని గుర్తించిన చంద్రబాబు వేదికపైనే ఎమ్మెల్యేల తప్పులను ఎత్తి చూపుతున్నారు. క్యాడర్ కు తాను ఉన్నానని భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. మరొకవైపు లోకేశ్ కూడా జిల్లాల పర్యటనకు వెళ్లినప్పుడు ఖచ్చితంగా కార్యకర్తలతో సమావేశాలు పెడుతుండటం వారిలో ఉత్తేజం తేవడం కోసమే.ప్రస్తుతం ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఉందని చంద్రబాబుకు తెలియనిది కాదు. ప్రజలతో పాటు కార్యకర్తలు కూడా ఎమ్మెల్యేల పనితీరుపై అసంతృప్తితో ఉన్నారు. మద్యం, ఇసుక వంటి వాటిల్లో ఎమ్మెల్యేలు కూరుకుని ఉండటంతో వారిని ఇప్పటికే చంద్రబాబు పిలిచి వార్నింగ్ ఇచ్చారు. ఫస్ట్ టైం ఎమ్మెల్యేలుగా
మిగిలిపోవద్దంటూ హెచ్చరికలు జారీ చేశారు. అయినా కొందరి ఎమ్మెల్యేల పనితీరు మారకపోవడం, కార్యకర్తల్లో ఉన్న నిరాశ, నిస్పృహలను పారదోలి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం చేసేందుకు చంద్రబాబు ఈ పథాన్ని ఎంచుకున్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో గెలవడంతో పాటు రానున్న అసెంబ్లీ ఎన్నికల వరకూ క్యాడర్ ను కాపాడుకునేందుకు చంద్రబాబు చేస్తున్న ఈ ప్రయత్నం ఎంత వరకూ ఫలిస్తుందో చూడాలి.

పంథా మార్చిన పవన్...

కాకినాడ, జూన్ 5, పెన్ పవర్: జనసేన అధినేత పవన్ కల్యాణ్ తన మీద పడిన ముద్రను చెరిపేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల వరకూ ఆయన మౌనంగానే ఉన్నారు. ప్రభుత్వంలో జరిగిన, తప్పొప్పులను ప్రశ్నించడం లేదు. అయితే ఇప్పుడు పూర్తిగా తన పంథాను మార్చుకున్నారు. పవన్ కల్యాణ్ ఇప్పటికే రాజకీయాల్లో తాను ఏం చేయాలి? ఎలా ఉండాలి? అన్న దానిపై ఒక క్లారిటీకి వచ్చినట్లుంది. ఏపీ రాజకీయాల్లో కేవలం టీడీపీ, వైసీపీ చుట్టూ రాజకీయాలు తిరగకుండా జనసేన ను కూడా అందులో యాడ్ చేయాలన్న తపన పవన్ కల్యాణ్ లో కనిపిస్తుంది. అందుకే ఆయన ఇటీవల కాలంలో తీసుకుంటున్న నిర్ణయాలు ఒకింత కూటమిలోని మిత్ర పక్షాలను కూడా ఆలోచనలో పడేస్తున్నాయి.ముందుగా గీత దాటిన ఎమ్మెల్యేలపై చర్యలకు సిద్ధమవుతున్నారు. రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఆయనను విప్ పదవి నుంచి తప్పించారు. అలాగే ప్రకాశం జిల్లా పార్టీ కార్యవర్గాన్ని మొత్తం రద్దు చేశారు. ఇది ఒక రకంగా టీడీపీకి బలమైన సంకేతాలు
ఇచ్చినట్లయింది. టీడీపీ ఎమ్మెల్యేలు అనేక మందిపై ఆరోపణలు వచ్చాయి. ఒక ఆదిమూలం మినహా టీడీపీ ఎవరిపైనా చర్యలు తీసుకోలేదు. అవినీతి ఆరోపణలు వచ్చినా చూసీ చూడనట్లు టీడీపీ వదిలేస్తుందన్న సిగ్నల్స్ ఇప్పటికే ప్రజల్లోకి వెళ్లిపోయాయి. అందుకే పవన్ కల్యాణ్ తాను అందరి లాంటి వాడిని కానని, రాజకీయాల్లో మార్పుకోసమే వచ్చానని చెప్పడానికి ఈ ప్రయత్నం పవన్ చేస్తున్నట్లు కనిపిస్తుంది.ఇక ఇప్పటి వరకూ ఉప ముఖ్యమంత్రిగా పవన్ కల్యాణ్ అధికార యంత్రాంగంపై పెద్దగా సీరియస్ అయిన దాఖలాలు కూడా లేవు. కానీ ఇప్పుడు మాత్రం అధికారుల పనితీరును ప్రశ్నిస్తున్నారు. గోదావరి కాలుష్యం పై మంత్రిపైన, అధికారులపైన కూడా హాట్ కామెంట్స్ చేశారు. అధికారులు సక్రమంగా పనిచేయకపోతే ఊరుకునేది లేదని హెచ్చరికలు పంపారు. దీంతో పవన్ కల్యాణ్ వైసీపీ, టీడీపీకి ప్రత్యామ్నాయం తానేనంటూ ప్రజలకు తెలియజెప్పే ప్రయత్నం చేస్తున్నారు. పవన్ కల్యాణ్ తనకంటూ ఒక వ్యూహం ఉందని చెబుతూ పార్టీని కూడా పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తూ, క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని నిర్ణయించడం కూడా పొలిటికల్ గేమ్ లో భాగమేనని అంటున్నారు. మొత్తం మీద పవన్ కల్యాణ్ అధికారంలో ఉన్నప్పుడే పార్టీని సెట్ చేయాలని, ప్రత్యామ్నాయంగా ఎదగాలని ప్లాన్ చేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది.

రాష్ట్రం ఏదైనా.. పవర్ పోతే అంతేనా?

హైదరాబాద్ పెన్ పవర్: రాజకీయాలు మారిపోయాయి. అధికారం చుట్టూనే రాజకీయం నడిచే పాడు రోజులు వచ్చి చాలాకాలమే అయ్యింది. అయితే.. ఇలాంటి దరిద్రాలు ఎక్కువగా తెలుగు రాష్ట్రాల్లోనే కనిపించేవన్న మాట బలంగా వినిపించేది. అందుకు భిన్నంగా ఇటీవల కాలంలో దేశంలోని పలు రాష్ట్రాలకు విస్తరించిన వైనం కనిపిస్తోంది. మిగిలిన రాష్ట్రాల సంగతి ఎలా ఉన్నా.. కమ్యునిస్టులు సుదీర్ఘకాలం పాలించిన రాష్ట్రాల్లో రెండు ముఖ్యమైనవి అందులో ఒకటి పశ్చిమ బెంగాల్ అయితే రెండోది కేరళం (కేరళ) ఈ రెండు రాష్ట్రాల్లో ఒక రాజకీయ పార్టీ చేతిలో ఉన్న అధికారం చేజారితే.. ఆ పార్టీ చెల్లాచెదురు కావటం పెద్దగా కనిపించదు. కానీ.. తాజాగా మాత్రం పశ్చిమబెంగాల్ లో చోటు చేసుకుంటున్న పరిణామాలు చూస్తే.. అధికారం చుట్టూనే రాజకీయం.. రాజకీయ నేతలన్న విషయం స్పష్టమవుతోంది. బ్యాక్ టు బ్యాక్ అన్నట్లుగా పదిహేనేళ్ల పాటు సుదీర్ఘంగా బెంగాల్ రాజకీయాల్ని ఒంటిచేత్తో నడిపిన దీదీ అలియాస్ మమతా బెనర్జీ ఇప్పుడు గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. పార్టీ ఏదైనా.. అధినేత ఎవరైనా.. తనకు నచ్చినట్లుగా.. తన పొలిటికల్ లెక్కలకు సరిపడే వారికి మాత్రమే కనీస గౌరవ మర్యాదలు దక్కేలా వ్యవహరించేవారు. ముఖ్యమంత్రులుగా వ్యవహరించి.. కాలం కర్మం బాగోక అధికారం చేజారితే అలాంటి ఇతర రాష్ట్రాలకు చెందిన అధినేతల్ని కలిసేందుకు సైతం ఇష్టపడని ట్రాక్ రికార్డు మమత సొంతం. అలాంటి ఆమెకు ఇప్పుడు చోటు చేసుకుంటున్న పరిణామాలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.ఇటీవల వెల్లడైన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో పార్టీ ఘోర పరాజయం పాలు కావటం ఒక ఎత్తు అయితే.. ఆ తర్వాత ప్రజల నుంచి ఎదురవుతున్న వ్యవతిరేకత.. తమ పార్టీ నేతలకు ఎదురవుతున్న చేదు అనుభవాలు ఆమెకు మరింత ఇబ్బందికరంగా మారాయి. నా మాటే శాసనం అన్నట్లుగా దశాబ్దాన్నర కాలం పాటు వ్యవహరించిన అధినేత మాట తాజాగా పూచిక పుల్లతో సమానంగా మారటాన్ని దీదీ లాంటి వారు జీర్ణించుకోవటం అంత తేలికైన విషయం కాదు.ఘోర పరాజయం నేపథ్యంలో పార్టీకి చెందిన 58 మంది ఎమ్మెల్యేలు బుధవారం వేరు కుంపటి పెట్టుకోగా.. అలాంటి షాక్ తగిలిన 24 గంటల్లోపే మరో దిమ్మతిరిగే షాక్ దీదీకి ఎదురైంది. పార్టీకి చెందిన కనీసం 20 మంది ఎంపీలు బీజేపీలో చేరేందుకు సిద్ధమువుతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. అదే జరిగితే.. మమతా బెనర్జీకి కోలుకోలేని దెబ్బ తగిలినట్లు అవుతుందని చెబుతున్నారు. ప్రస్తుతం ఆమె పార్టీకి లోక్ సభలో 28 మంది ఎంపీలు ఉంటే.. రాజ్యసభలో 13 మంది ఎంపీలు ఉన్నారు. వీరిలో అత్యధికులు పార్టీ మారే ఆలోచన చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. అదే జరిగితే.. అదంతా దీదీ వైఫల్యంగానే చెప్పాలి. అధికారంలో ఉన్నప్పుడు ఎవరి మాటకు పెద్ద ప్రాధాన్యత ఇవ్వకుండా..తాను నమ్మిన దారిలో నడవటం.. అలా నడిచే అంశంపై పార్టీలో వ్యతిరేకత ఉన్నప్పటికి.. తనకున్న అధికార బలంతో బయటకు రాకుండా ఉండేలా వ్యవహరించిన ఆమెకు.. ఇప్పుడు కొత్త అనుభవాలు ఎదురవుతున్నాయి. ఆమెకు అత్యంత సన్నిహితులుగా చెప్పే వారు సైతం ఆమె నుంచి దూరమవుతున్నారు. తాజాగా దీదీకి అత్యంత సన్నిహితుడన్న పేరున్న కోల్ కతా మేయర్ గా వ్యవహరించే ఫర్హద్ హకీమ్ సైతం తన పదవికి రాజీనామా చేశారు. ముఖ్యమంత్రి సువేందుతో చర్చలు జరిపిన తర్వాత ఈ నిర్ణయం తీసుకోవటం చూస్తే.. అధికారం ఉన్నంతవరకు చుట్టూ ఉన్న వారంతా.. పవర్ చేజారిన తర్వాత అంతే సంగతులన్న కొత్త విషయం దీదీ అనుభవంలోకి వచ్చినట్లైంది. మరి.. ఈ వరుస షాకులకు ఆమె ఎలా రియాక్టు అవుతారో చూడాలి.

గ్లోబల్ సిటీగా ఆంధ్రా

విజయవాడ జూన్ 5, పెన్ పవర్: ఇప్పటివరకు ఐటీ రంగం అత్యధిక ఉద్యోగాలను కల్పిస్తోంది. ఏపీ సరికొత్త మైలురాళ్లు అందుకునేందుకు సిద్ధంగా ఉంది. ఇప్పటికే గూగుల్ నుంచి మొదలు పెడితే పెద్దపెద్ద కంపెనీల వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్నాయి. భారీగా కార్యకలాపాలను సాగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాయి. అయితే ఇక్కడితోనే ఏపీ పారిశ్రామిక ప్రస్థానం ఆగిపోవడం లేదు. అంతకుమించి అనేలాగా ఏపీ మంత్రి నారా లోకేష్ అడుగులు వేస్తున్నారు.చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఐటీ రంగానికి విశేషమైన ప్రాధాన్యం ఇచ్చారు. పెట్టుబడులు పెట్టే విధంగా కంపెనీలకు
ప్రోత్సాహకాలు కల్పించారు. ఆయన కల్పించిన స్వేచ్ఛాయుతమైన వాణిజ్య విధానం నేడు హైదరాబాద్ నగరాన్ని మన దేశానికి రెండవ ఐటి రాజధానిగా చేసింది.విభజిత ఆంధ్ర ప్రదేశ్ లో కూడా ఐటీ రంగానికి
విశేషమైన ప్రాధాన్యం ఇస్తున్నారు చంద్రబాబు. ఈ క్రమంలో దేశీయంగా పేరుపొందిన కంపెనీలు పెట్టుబడులు పెట్టే విధంగా రూపకల్పన చేస్తున్నారు. గూగుల్ నుంచి మొదలు పెడితే టిసిఎస్ వరకు పెద్ద పెద్దకంపెనీలు ఆంధ్రప్రదేశ్లో కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల ఐటీరంగం తీవ్రంగా ప్రభావితం అవుతుంది. భవిష్యత్తులో ఏం జరుగుతుందో తెలియడం లేదు ఈ నేపథ్యంలో కొత్త ఆలోచన చేశారు ఏపీ మంత్రి నారా లోకేష్. తన తండ్రి మాదిరిగానే వినూత్నంగా ఆలోచించి.. ఏపీ రాష్ట్రానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారు.నారా లోకేష్ ప్రస్తుతం రష్యాలో పర్యటిస్తున్నారు. అక్కడ అనేక రకాల కంపెనీల ప్రతినిధులతో మాట్లాడారు. ఏపీలో ఉన్న పరిస్థితుల గురించి.. పెట్టుబడులకు అనుకూలంగా ఉన్న విధానాల
గురించి వెల్లడించారు. ఇక్కడితోనే నారా లోకేష్ ఆగిపోలేదు. ఏకంగా స్పేస్ పాలసీ గురించి వెల్లడించారు. తమ రాష్ట్రానికి స్పేస్ పాలసీ అనేది ఒకటి ఉందని.. తద్వారా రెండు ప్రత్యేకమైన స్పేస్ సిటీలను ఏర్పాటు చేస్తున్నామని నారా లోకేష్ వివరించారు.రష్యాలోని ఎస్పీఐఎఫ్ వేదికగా జరుగుతున్న సదస్సులో ఆయన మాట్లాడారు.. స్పేస్ సిటీల ద్వారా 25వేల కోట్ల పెట్టుబడులు.. 5000 మందికి ప్రత్యక్షంగా.. 30 వేల మందికి పరోక్షంగా ఉద్యోగాలు అందిస్తామని ఆయన ప్రకటించారు.. అంతరిక్షంలో ప్రయోగాలు చేసే వాహనాలకు సంబంధించిన అసెంబ్లింగ్.. ఉపగ్రహాల తయారీ.. ఇతర పరికరాల కోసం తిరుపతి సమీపంలో దాదాపు 2,800 ఎకరాల విస్తీర్ణంలో స్పేస్ సిటీని ఏర్పాటు చేస్తున్నామని నారా లోకేష్ వివరించారు.ఇప్పటికే రాయల్ ఎన్ఫీల్డ్ రాయలసీమలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంది. కియా పరిశ్రమ రాయలసీమ ముఖ చిత్రాన్ని మార్చేసింది. ఇంకా అనేక రకాల పరిశ్రమలు రాయలసీమలో ఏర్పాటు కాబోతున్నాయి. ఇప్పుడు స్పేస్ సిటీ ద్వారా రాయలసీమలో ప్రధాన పట్టణమైన తిరుపతికి సరికొత్త గుర్తింపు రానుంది. ఆధ్యాత్మిక ప్రాంతంగా ప్రపంచ స్థాయి పేరు తెచ్చుకున్న తిరుపతి.. ఇప్పుడు పారిశ్రామికపరంగా కూడా సరికొత్తగా గుర్తింపును అందుకోనుంది.పారిశ్రామికంగా ఒక రాష్ట్రం బాగుంటే పెట్టుబడులు బాగా వస్తాయి. ఆ రాష్ట్రానికి గ్లోబల్ గుర్తింపు తీసుకొస్తే పెట్టుబడులకు ఇబ్బంది ఉండదు. అందువల్లే నారా లోకేష్ దూకుడు కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా ఆయన విదేశాలలో పర్యటిస్తూ.. పెద్దపెద్ద కంపెనీల ప్రతినిధులతో మాట్లాడుతూ.. వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టించే విధంగా ఒప్పిస్తున్నారు. గతంలో దావోస్ లో పర్యటించిన నారా లోకేష్.. అనేక కంపెనీల ప్రతినిధులతో మాట్లాడారు. ఎం ఓ యు లు కుదుర్చుకున్నారు. ఫలితంగా ఆ కంపెనీలు ఏపీ రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్నాయి.ఇటీవల రాయల్ ఎన్ఫీల్డ్ వంటి కంపెనీ ఏపీలో పెట్టుబడులు పెట్టింది. రాయలసీమలో వాహనాల తయారీని చేపడుతోంది. గతంలోని రాయలసీమ ప్రాంతంలో కియా పరిశ్రమ ఏర్పాటు అయింది. ఇప్పుడు నారా లోకేష్ రష్యాలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ఆ దేశ వ్యాపారవేత్తలతో సమావేశం అయ్యారు. మైక్రో ఎలక్ట్రానిక్స్ విభాగంలో పేరుపొందిన ఎలిమెంట్ గ్రూప్.. అల్యూమినియం ఉత్పత్తులు తయారుచేసే రూసాల్.. కెమికల్ ఉత్పత్తులు తయారుచేసే రస్కేమ్ వంటి కంపెనీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. తమ రాష్ట్రంలో పెట్టుబడి పెట్టాలని వారిని ఆహ్వానించారు.వారితో సుదీర్ఘ సమయం సమావేశం నిర్వహించిన లోకేష్.. ఏపీ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఉన్న అనుకూలమైన పరిస్థితుల గురించి వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న పెట్టుబడిల ప్రోత్సాహక అనుమతుల గురించి వివరించారు. ఆ తర్వాత మాస్కో ట్రాన్స్పోర్ట్స్ డెవలప్మెంట్ సెంటర్ ను లోకేష్ సందర్శించారు. అక్కడి రవాణా వ్యవస్థ నిర్వహణపై స్థానిక అధికారులను ప్రశంసించారు. ఏపీ రాష్ట్రంలో కూడా ఇటువంటి విధానాన్ని అమలులోకి తీసుకొస్తామని ఆయన పేర్కొన్నారు.

పెన్ పవర్

శనివారం 6 జూన్ 2026

భారత్‌లో ఉండటం కోహ్లీకి ఇష్టం లేదు.. అందుకే లండన్‌లో సెటిల్!

హైదరాబాద్ పెన్ పవర్: టీమిండియా స్టార్ బ్యాటర్, ఆర్‌సీబీ ఆటగాడు విరాట్ కోహ్లీకి భారత్‌లో ఉండటం ఇష్టం లేదని సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లేయర్ లియామ్ లివింగ్ స్టోన్ సంచల న వ్యాఖ్యలు చేశాడు. ప్రశాంతమైన జీవితాన్ని విరాట్ కోహ్లీ కోరుకుంటున్నాడని, తన ఫ్యామిలీతో ఎక్కువ సమయాన్ని గడపాలనుకుంటున్నాడని పేర్కొన్నాడు. అందుకోసమే అతడు లండన్‌లో సెటిల్ అయ్యాడని తెలిపాడు.ప్రస్తుతం భారత్‌తో తాను గడుపుతున్న జీవితాన్ని విరాట్ కోహ్లీ పెద్దగా ఇష్టపడటం లేదు.. అందరి కళ్లూ ఎప్పుడూ తనపైనే ఉండాలని అతను అస్సలు అనుకోడని పేర్కొన్నాడు. కోహ్లీ చాలా మంచి వ్యక్తి.. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆర్‌సీబీకి ప్రాతినిధ్యం వహించిన లియామ్ లివింగ్ స్టోన్.. తాజా సీజన్‌లో సన్‌రైజర్స్ తరపున ఆడాడు.. ఇటీవలే ఐపీఎల్ ముగియడంతో స్వదేశానికి వెళ్లిన లివింగ్ స్టోన్.. అక్కడ ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్లతో కలిసి ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా కింగ్ కోహ్లీపై ప్రశంసలు కురిపించాడు.

విరాట్ కోహ్లీ అద్భుతమైన వ్యక్తి.. నేను ఎప్పుడూ అతనికి ప్రత్యర్థిగానే ఆడా.. కోహ్లీ ఎప్పుడూ స్మైల్ తోనే కనిపిస్తాడు. అతనితో గొడవకు దిగితే అదే రీతిలో సమాధానం ఇస్తాడు. కానీ స్టేడియంలో మాత్రం పోటీతత్వంతో ఆడుతాడు. కోహ్లీ.. బౌండరీ లైన్ దాటి మైదానంలో అడుగు పెట్టగానే మారిపోతాడు.. కానీ గ్రౌండ్ బయట అతను అద్భుతమైన వ్యక్తి.. చాలా ప్రశాంతంగా ఉంటాడని లివింగ్ స్టోన్ వెల్లడించాడు.

ఆర్‌సీబీ కోచింగ్ స్టాఫ్ మోబాట్, ఆండీ ఫ్లవర్ విరాట్ కోహ్లీ అడే విధానాన్ని పూర్తిగా మార్చేశారని లియామ్ లివింగ్ స్టోన్ చెప్పుకొచ్చాడు. కొంచెం దూకుడుగా ఆడాలని, సిక్సర్లు కొట్టాలని కోహ్లీకి సూచించడంతో.. అతడి ఆటతీరు పూర్తిగా మారింది. గతానికి భిన్నంగా కోహ్లీ దూకుడుగా ఆడుతున్నాడు. స్పిన్ బౌలింగ్‌లోనూ భారీ షాట్స్ కొడుతున్నాడని లివింగ్ స్టోన్ పేర్కొన్నాడు.

ఐపీఎల్‌లో తోపు.. మహారాజా ట్రోఫీలో కేఎల్ రాహుల్‌ని పట్టించుకోని ఫ్రాంచైజీలు

హైదరాబాద్ పెన్ పవర్: ఐపీఎల్-2026లో అద్భుతమైన ఫామ్‌తో దుమ్మురేపిన టీమిండియా స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌కు తన సొంత గడ్డపైనే ఊహించని షాక్ తగిలింది. కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహారాజా ట్రోఫీ టీ20 లీగ్ మెగా వేలంలో రాహుల్‌ను కొనుగోలు చేయడానికి ఏ ఫ్రాంచైజీ కూడా ఇంట్రెస్ట్ చూపించలేదు.. రూ.2 లక్షల బేస్ ప్రైస్‌తో వేలంలోకి వచ్చిన కేఎల్ రాహుల్.. చివరికి అన్‌సోల్డ్) ప్లేయర్‌గా మిగిలిపోవడం అందరినీ షాక్ కి గురి చేసింది.

ఎందుకు తీసుకోలేదంటే?:

ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉన్నప్పటికీ కేఎల్ రాహుల్‌ను ఏ జట్టూ తీసుకోకపోవడానికి ప్రధాన కారణం అతడు అందుబాటులో ఉండటంపై స్పష్టత లేకపోవడమేనని తెలుస్తోంది. జూన్ నెలలో భారత జట్టు అంతర్జాతీయ మ్యాచ్‌లతో ఫుల్ బిజీగా ఉండబోతుంది. జూన్ 6 నుంచి ఆఫ్ఘనిస్తాన్‌తో జరగబోయే ఏకైక టెస్ట్ మ్యాచ్‌కు రాహుల్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. అనంతరం జూన్ 13 నుంచి జరగనున్న వన్డే సిరీస్‌లోనూ ఆడనున్నాడు. అంతేకాదు, జూలై రెండో వారంలో కూడా వన్డే సిరీస్ కోసం ఇంగ్లాండ్ పర్యటనకు కేఎల్ రాహుల్ వెళ్లనున్నాడు.

జాతీయ జట్టు బాధ్యతల వల్లే దూరం:

ఇలా వరుసగా అంతర్జాతీయ మ్యాచ్‌లు, జాతీయ జట్టు బాధ్యతలు ఉండటంతోనే ఈ

మహారాజా టీ20 లీగ్‌లో కేఎల్ రాహుల్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండే అవకాశం లేదు.. అందుకే ఫ్రాంచైజీలు అతనిపై బిడ్ వేయడానికి వెనుకాడుగు వేశాయి. కాగా.. ఈ ప్రతిష్టాత్మక మహారాజా ట్రోఫీ టీ20 లీగ్ మ్యాచ్‌లు మొత్తం హుబ్లీ, మైసూర్, బెంగళూరు నగరాల్లో జరగబోతున్నాయి.

టీమిండియా డ్రెస్సింగ్ రూమ్‌లో మళ్లీ రచ్చ.. నెట్టింట గంభీర్ వ్యాఖ్యలపై జోరుగా చర్చ

హైదరాబాద్ పెన్ పవర్: భారత్, ఆఫ్ఘనిస్తాన్ మధ్య జూన్ 6 నుంచి చండీగఢ్‌లో జరగబోయే మొదటి టెస్ట్ మ్యాచ్‌కు ముందు టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఈ సిరీస్ కోసం రిషబ్ పంత్‌ను వైస్ కెప్టెన్సీ పదవి నుంచి తొలగించి, ఆ బాధ్యతలను కేఎల్ రాహుల్‌కు అప్పగించడంపై గంభీర్ ఓపెన్ అయ్యాడు. ఐపీఎల్‌లో 14 మ్యాచ్‌ల్లో కేవలం 312 రన్స్ చేయడమే కాకుండా, సౌతాఫ్రికాతో జరిగిన గత టెస్ట్ సిరీస్‌లో 12.25 యావరేజ్‌తో కేవలం 29 రన్స్ మాత్రమే చేసి పంత్ తీవ్రంగా నిరాశపరిచాడు. ఈ ఫామ్ ఎఫెక్ట్ వైస్ కెప్టెన్సీపై పడినట్లు వార్తలపై గంభీర్ స్పందించాడు.

కెప్టెన్సీ అనేది బై ప్రొడక్ట్ మాత్రమే:

రిషబ్ పంత్ వైస్ కెప్టెన్సీ మార్పుపై గంభీర్ మాట్లాడుతూ.. ఆటగాడికి అసలైన బాధ్యత దేశం కోసం ఆడటమే.. కెప్టెన్సీ, వైస్ కెప్టెన్సీ అనేవి కేవలం బై ప్రొడక్ట్స్ మాత్రమే.. పంత్ తన సహజసిద్ధమైన ఆటను మార్చుకోవాలని మేము చెప్పం.. కానీ, మ్యాచ్ సిట్యుయేషన్‌ను బట్టి ఆడటం చాలా ముఖ్యం.. పరుగులు చేయడం, వికెట్లు తీయడమే అసలైన టార్గెట్ అని స్పష్టం చేశాడు.

నెంబర్ 3 బ్యాటింగ్ పై క్లారిటీ:

మరోవైపు నంబర్ 3 బ్యాటింగ్ పొజిషన్‌పై కూడా కోచ్ గంభీర్ క్లారిటీ ఇచ్చాడు. దేవదత్ పడిక్కల్ నుంచి గట్టి పోటీ వస్తున్నప్పటికీ, సాయి సుదర్శన్‌కే తాము అండగా ఉంటామని చెప్పాడు. సుదర్శన్‌కు నంబర్ 3లో తగినన్ని అవకాశాలు రాలేదని, ఇంగ్లాండ్‌లో కెరీర్ స్టార్ట్ చేయడం అంత ఈజీ కాదని గంభీర్ గుర్తు చేశాడు. ఐపీఎల్‌లో అద్భుతంగా రాణించిన సుదర్శన్‌కు లాంగ్ రన్ ఇస్తామని కోచ్ భరోసా ఇచ్చాడు. ఇంగ్లాండ్‌తో సిరీస్‌ను 2--2తో డ్రా చేసుకోవడం, గత మ్యాచ్‌ల్లో ఓడిపోవడంతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో ఇండియా ప్రస్తుతం 6వ స్థానానికి పడిపోయింది. దీనిపై గంభీర్ మాట్లాడుతూ.. మేము ఎప్పుడూ పాజిటివ్‌గానే ఉంటాం.. డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్న ప్రతి ఒక్కరికీ డబ్ల్యూటీసీ ఫైనల్ చేరతామనే నమ్మకం ఉంది.. మాకున్న క్వాలిటీ, టాలెంట్‌తో మేము ఫైనల్ గెలవలేకపోవడానికి ఎలాంటి కారణం లేదని ధీమా వ్యక్తం చేశాడు.

బీచ్‌లో మధురిమ బికినీ రచ్చ.. నెటిజన్లు ఫిదా!

టాలీవుడ్‌లో అల్లరి నరేష్ సరసన 'సరదాగా కాసేపు' సినిమాలో హీరోయిన్‌గా నటించి మెప్పించిన అందాల భామ మధురిమ గుర్తుంది కదా! ఆమె అసలు పేరు నైరా బెనర్జీ. సౌత్‌లో స్టార్ హీరోయిన్‌గా రాణించలేకపోయినా, ప్రస్తుతం బాలీవుడ్, ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లలో బిజీగా ఉంటోంది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ, తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన కొన్ని బికినీ ఫోటోలు ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. ఆ హాట్ ఫోటోల ముచ్చట్లు, ఇప్పుడు చూద్దాం..

టాలీవుడ్ జర్నీ గుర్తుందిగా:

నైరా బెనర్జీ తెలుగు ప్రేక్షకులకు 'మధురిమ'గానే బాగా పరిచయం. 2009లో 'ఆ ఒక్కడు' సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత ఆరెంజ్, షాడో, కొత్త జంట, టెంపర్ లాంటి పెద్ద సినిమాల్లో క్రేజీ క్యారెక్టర్స్ చేసింది. 2015లో దోచేయ్ సినిమాలో ఒక స్పెషల్ సాంగ్‌లో మెరిసిన తర్వాత ఈమె టాలీవుడ్‌కు కాస్త దూరమైంది. కానీ, హిందీ ఇండస్ట్రీలో మాత్రం వరుస ఆఫర్లతో దూసుకుపోతోంది. రీసెంట్‌గా అశుతోష్ రాణా, అభిమన్యు సింగ్‌లతో కలిసి ఆమె నటించిన బాలీవుడ్ యాక్షన్-కామెడీ మూవీ 'వన్ టూ చా చా చా' రిలీజ్ అయి మంచి హిట్ కొట్టింది. అలాగే 'మై వైఫ్ రెంటెడ్ మీ అవుట్' అనే మినీ టీవీ సిరీస్‌తో పాటు, 'ఖాకీ 2' లాంటి పాపులర్ వెబ్ సిరీస్‌లలో కూడా నటిస్తూ ఓటీటీలో ఫుల్ బిజీగా గడుపుతోంది.

ఏదేమైనా, సినిమాల్లో ట్రెడిషనల్ లుక్స్‌తో అలరించిన ఈ మధురిమ.. ఇప్పుడు నైరా బెనర్జీగా బాలీవుడ్‌లో గ్లామర్ అండ్ యాక్టింగ్‌తో సెకండ్ ఇన్నింగ్స్ సూపర్బ్‌గా లీడ్ చేస్తోంది. ఇక వెండితెరపైనే కాదు, సోషల్ మీడియాలోనూ ఈమె రేంజ్ రోజురోజుకూ పెరిగిపోతోంది. మరి ఈ ముద్దుగుమ్మ ముందు ముందు మరిన్ని మంచి ప్రాజెక్టులతో తెలుగులోకి కూడా రీఎంట్రీ ఇవ్వాలని ఆశిద్దాం.



ఆకట్టుకుంటున్న బికినీ లుక్:

తాజాగా నైరా గోవా బీచ్‌లో దిగిన కొన్ని కిల్లర్ ఫోటోలను ఇన్‌స్టాలో పోస్ట్ చేసింది. రంగురంగుల ఫ్లోరల్ ప్రింట్ ఉన్న హాల్టర్ నెక్ బికినీ టాప్, దానికి మ్యాచ్ అయ్యే స్ట్రింగ్ బాటమ్స్ వేసుకుని ఇసుక తిన్నెలపై అద్దాల నటిలా మెరిసిపోయింది. ఇక తడిసిన జుట్టును వెనక్కి వేసి, సన్ కిస్డ్ గ్లామర్‌తో ఆమె ఇచ్చిన పోజులు కుర్రాళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి.

క్యాప్షన్ అదిరింది బాసూ:

ఈ హాట్ పిక్స్ పోస్ట్ చేస్తూ ఆమె పెట్టిన క్యాప్షన్ కూడా తెగ వైరల్ అవుతోంది. "మషూకా హూ!!! హ్యాండిల్ చేయడం కష్టం కాదు కానీ, మర్చిపోవడం చాలా కష్టం. రెడ్ ఫ్లాగ్ ఆ.. లేక రిలేషన్‌షిప్ గోలా?" అంటూ ఒక క్రేజీ లైన్ రాసుకొచ్చింది. ఇక దీనికి నెటిజన్లు "నువ్వు ఎప్పటికీ రిలేషన్‌షిప్ గోల్స్ క్వీన్‌వే" అంటూ హార్ట్, ఫైర్ ఎమోజీలతో కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

బాలీవుడ్‌లో బ్యాక్ టు బ్యాక్ హిట్స్:

నైరా కేవలం గ్లామర్ షోకే పరిమితం కాకుండా నటిగానూ

శింబుతో సినిమా చూడాలనుంది: మీనాక్షి

టాలీవుడ్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న కథానాయిక మీనాక్షి చౌదరి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. తెలుగు, తమిళ భాషల్లో వరుస అవకాశాలు అందుకుంటున్న ఈ అందాల నటి, ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తమిళ స్టార్ హీరో శింబుపై తన అభిమానాన్ని వ్యక్తం చేశారు. ఇంటర్వ్యూలో భాగంగా "సినీ పరిశ్రమకు చెందిన ఏ హీరోతోనైనా సినిమా చూడడానికి వెళ్లే అవకాశం వస్తే ఎవరిని ఎంచుకుంటారు?" అనే ప్రశ్నకు మీనాక్షి ఏమాత్రం ఆలోచించకుండా శింబు పేరును చెప్పారు. "సినిమా చూడటానికి వెళ్లాలంటే నేను ఖచ్చితంగా శింబు గారినే ఎంచుకుంటాను" అంటూ సమాధానమిచ్చారు. ఆయన నటన, తెరపై కనిపించే తీరు తనకు ఎంతో ఇష్టమని పేర్కొన్నారు. మీనాక్షి చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం అభిమానుల మధ్య చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా శింబు అభిమానులు ఈ వ్యాఖ్యలను ఆనందంగా స్వాగతిస్తూ, వీరిద్దరి కలయికలో ఒక చిత్రం వస్తే చూడాలని ఉందంటూ సామాజిక మాధ్యమాల్లో అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, తమిళ సినీ వర్గాల్లో వినిపిస్తున్న కథనాల ప్రకారం శింబు కథానాయకుడిగా తెరకెక్కుతున్న ఓ భారీ చిత్రంలో మీనాక్షి చౌదరి కథానాయికగా నటించే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ వార్తల మధ్య ఆమె చేసిన వ్యాఖ్యలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రస్తుతం మీనాక్షి చౌదరి తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమల్లో బిజీగా గడుపుతున్నారు. వరుస విజయాలతో ఆమెకు 'అదృష్ట కథానాయి' అనే పేరు కూడా వచ్చింది. తెలుగులో పలు ప్రతిష్టాత్మక చిత్రాల్లో నటిస్తూనే, తమిళంలోనూ వరుస అవకాశాలను అందుకుంటున్నారు. హర్యానాకు చెందిన మీనాక్షి చౌదరి వృత్తిరీత్యా దంత వైద్యురాలు. విద్యాభ్యాసం పూర్తయ్యాక మోడలింగ్ రంగంలో అడుగుపెట్టి జాతీయ స్థాయి అందాల పోటీల్లో గుర్తింపు పొందారు. అనంతరం సినీ రంగంలోకి ప్రవేశించి తన అందం, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ అగ్ర కథానాయికల జాబితాలో చోటు సంపాదించారు. ప్రస్తుతం ఆమె నటిస్తున్న కొత్త చిత్రాలపై కూడా సినీ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. వరుస విజయాలతో ముందుకు సాగుతున్న మీనాక్షి చౌదరి పేరు మరోసారి వార్తల్లో నిలవడానికి శింబుపై చేసిన ఈ వ్యాఖ్యలే కారణమయ్యాయి.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com